/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
29-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 209
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : త్రయోదశి మ.02.48 వరకు, నక్షత్రం: శ్రవణ, తె:02.43 వరకు, వర్జ్యం: ఉ.03.19-04.43 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.23 వరకు, రాహుకాలం: మ.03.23-04.56 వరకు

## అభివృద్ధి పథంలో ఆర్థిక వ్యవస్థ



అన్ని రంగాలు అభివృద్ధి చెందాలి

దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపే రోజు దగ్గర్లోనే ఉంది

ప్రధాని మోదీ

11



## బీజేపీకి చరిత్ర లేదు.. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు

చరిత్ర, భవిష్యత్తు ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్

కాంగ్రెస్‌ది డిక్లరేషన్ సభ కాదు.. ఫ్రస్టేషన్ సభ

విజన్ లేని కాంగ్రెస్ ఇచ్చిన డజన్ హామీలు గాలిలో దీపాలే

మంత్రి కేటీఆర్ ట్వీట్



## కేసీఆర్ ఖేల్‌ఖతం.. బీఆర్ఎస్ దుకాణ్ బంద్

యావత్ తెలంగాణ గుండె చప్పుడు ఇదే

కేటీఆర్ ట్వీట్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రీట్వీట్

10 అంశాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల వైఖరిని పోలుస్తూ పోస్ట్

వివరాలు.. 2లో

# గ్యారంటీ కార్డుతో ప్రజల్లోకి..

అధికారంలోకి రాగానే హామీలన్నీ అమలు చేస్తాం

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే

లెఫ్ట్ పార్టీలతో ప్రస్తుత చర్చలు అనధికారికమే..

అసలైన చర్చలు పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత జరుపుతారు

వచ్చే నెల 17కు కాస్త అటూఇటూగా మేనిఫెస్టో విడుదల ఉంటుందని వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 28 (మనం న్యూస్):** కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలోని కీలక అంశాలతో గ్యారెంటీ కార్డును రూపొందిస్తామని.. ఆ గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయడం ద్వారా అధికారంలోకి వచ్చాక హామీలను నిలబెట్టుకుంటామనే భరోసాను ప్రజల్లో కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే చెప్పారు. సెప్టెంబర్ 17న పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయాలన్న ప్రతిపాదన ఉందని.. ఒకట్రెండు రోజులు అటూఇటూగా మేనిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో రోహిత్‌చౌదరి, మహేశ్‌కుమార్‌గౌడ్, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఫహీంలతో కలసి ఠాక్రే మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీపరంగా అంతర్గతంగా సర్వేలు నిర్వహిస్తున్నామని, తాము అధికారంలోకి వస్తామని వాటిలో స్పష్టంగా వెల్లడవుతోందని చెప్పారు. రోజురోజుకూ బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతోందని, ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఈ గ్రాఫ్ మరింత దిగజారుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఒక కారు తిరుగుతోంది. ఆ కారులో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితలతోపాటు బీజేపీ కూడా కలసి ప్రయాణం చేస్తోంది.. అని ఠాక్రే వ్యాఖ్యానించారు. ప్రతి పార్లమెంటు స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లను ..మిగతా 2లో



## గాంధీభవన్‌లో రైతు గోస

2




# అన్నగారికి వందనం

ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల

సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఎంతో ప్రత్యేకం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

ఎన్టీఆర్ రూ.100 నాణెం విడుదల చేసిన రాష్ట్రపతి

హాజరైన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

ఇది ఎన్టీఆర్‌కు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా

మహిళలకు ఆస్తిలో హక్కు ఉండాలని ఎన్టీఆర్ చెప్పారు

ఎన్టీఆర్ ఒక తరం హీరో కాదు, అన్ని తరాలకు ఆదర్శ హీరో : పురందేశ్వరి

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావుకి జాతీయ గుర్తింపు దక్కింది స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి.. తెలుగు సినిమా ద్వారా దేశ సంస్కృతిని చాటి చెప్పారు. రామాయణ, మహాభారతాలకు ఆయన నటనతో జీవం పోశారు. రాముడు, కృష్ణుడి చరిత్రని అందరికీ చాటి చెప్పారు. ఆయననే రాముడు అనుకునే స్థాయిలో నటించారు. ఎన్‌టీఆర్ కేవలం కొంత మందికే హీరో కాదని, తరతరాలకు హీరో.. శతజయంతి సందర్భంగా అన్నగారికి వందనం.

వివరాలు.. 11లో



## రోవర్ ముందు భారీ గొయ్యి..

### రూట్ మార్చిన ఇస్రో

చంద్రుడిపై భారీ బిలం గుర్తింపు

ఇస్రో సూచనలతో మార్గాన్ని మార్చుకున్న రోవర్

మరిన్ని ఫోటోలను విడుదల చేసిన ఇస్రో

11

సూర్యుడిపై పరిశోధనలు..

ఆదిత్యుడిపై అధ్యయానికి ఇస్రో సిద్ధం

'ఆదిత్య ఎల్-1'కు ముహూర్తం ఖరారు!

సెప్టెంబర్ 2న ఆదిత్యుడిపై అధ్యయన యాత్ర

# కేసీఆర్ మళ్లీ వస్తే కష్టాలే



బియ్యం అమ్మకం..

రూ.4 వేల కోట్ల స్కామ్

భారీ స్కాం చేయాలని కల్వకుంట్ల కుటుంబం ప్లాన్

వచ్చే ఆ సొమ్ము ఎన్నికల్లో ఖర్చు చేసేందుకే పన్నాగం

ధాన్యం అమ్మకాలపై విమర్శలు

ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపణ

**హైదరాబాద్, ఆగస్టు 28 (మనం న్యూస్):** మళ్లీ కేసీఆర్ గెలిస్తే రాష్ట్రంలో వ్యవసాయం బంద్ అవుతుందని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో డబ్బు కోసమే కేసీఆర్ బియ్యం అమ్ముకుంటానని కేంద్రానికి లేఖ రాశారన్నారు. కిలో 5 నుంచి 6 రూపాయలు తక్కువకు పెద్ద వ్యాపారులకు అమ్మేందుకు కల్వకుంట్ల కుటుంబం ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బియ్యం అమ్మితే మిల్లర్లు తీవ్రంగా నష్టపోతారన్నారు. మిల్లులను అప్ గ్రేడ్ చేసుకోమని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో చెప్పిందని తెలిపారు. లిక్కర్ స్కాంలు, డబ్బులు దండుకోవడం తప్ప ఏమీ చేయలేదు బీఆర్ఎస్ అంటూ మండిపడ్డారు. మక్కపంట వేయొద్దని ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెబుతుందని... మరోవైపు అవే మక్కలను ఇంపోర్ట్ చేసుకోవాలని కేంద్రంపై ఆ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి ఒత్తిడి తెస్తున్నారని ఎంపీ తెలిపారు. బియ్యం అమ్మకాలతో నాలుగు వేల కోట్ల రూపాయల కుంభకోణా నికి తెర తీశారన్నారు. బియ్యం ..మిగతా 2లో

# దళితులను వంచించిన చరిత్ర కాంగ్రెస్‌దే

కొత్తగా డిక్లరేషన్ అంటూ మభ్య పెట్టే యత్నం

దళితులను మోసం చేయడం తప్ప మరోటి కాదు

కాంగ్రెస్ డిక్లరేషన్‌పై మండిపడ్డ కవిత



**కామారెడ్డి, ఆగస్టు 28 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ దళితుల మీద ఎక్కడా లేని ప్రేమ ఒలుకబోస్తుందని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. దశాబ్దాలుగా వారిని అణిచివేతకు గురిచేసిన విషయం మరచిపోయినట్లుగా ఉందన్నారు. కామారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గంపగోవర్ధన్‌తో కలసి ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దళితులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నది. దేశాన్ని, రాష్ట్రాన్ని ఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ పెట్టి దళితులకు ఏమో చేస్తామనడం భావ దారిద్ర్యం తప్ప మరొకటి కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పనులని కాంగ్రెస్ పార్టీ కాపీ కొడుతోందని, కాంగ్రెస్ పార్టీ దళితులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ఆమె ఆరోపించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ పెట్టి దళితులకు ఏమో చేస్తామనడం భావ దారిద్ర్యం తప్ప మరొకటి కాదని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వచ్చి ఎస్సీ డిక్లరేషన్ ..మిగతా 2లో

## డిసెంబర్‌లోనే లోక్‌సభ ఎన్నికలు



పాలక బిజెపి అడుగులు వేస్తోందన్న మమతా బెనర్జీ

వివరాలు.. 2లో

### మంచిమాట

లోకంలో అన్నిటికన్నా సులువైన పని నమ్మకాన్ని కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం

# కాళేశ్వరంపై సందేహాలన్నీ తీర్చండి

అదనపు టీఎంసీ పనులకు అనుమతులు పరిశీలిస్తాం

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి లేఖ

గతంలో ఇచ్చిన వివరణలు అసంపూర్తిగా ఉన్నాయని వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 28 (మనం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు భవితవ్యం, మనుగడ, సుస్థిరతలపై కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) లేవనెత్తిన సందేహాల్లో కొన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వలేదని, వాటికి కూడా బదులిస్తే అదనపు టీఎంసీ పనులకు అనుమతుల జారీని పరిశీలిస్తామని కేంద్ర జలశక్తి శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపినట్లు తెలిసింది. జీఎస్టీ సమావేశంలో పాల్గొనేందుకు గత జూలైలో ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్రావు అక్కడ జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు అదనపు టీఎంసీ పనులకు ..మిగతా 2లో



## లిక్కర్ స్కాం కేసులో కొత్త ట్విస్ట్..

లంచం తీసుకున్న ఈడీ ఆఫీసర్

మద్యం కేసులో కీలక అధికారులపై సీబీఐ కేసులు

నేరపూరిత కుట్రకు పాల్పడ్డారన్న ఆరోపణలతో కేసు నమోదు

2

# అందోళన వద్దు.. హుస్నాబాద్ మనదే



పదేళ్లు గడుస్తున్న గౌరవెల్లిని ప్రారంభించలేదు

ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చారో చెప్పాలి

సిద్దిపేటలో కలిపిపుడు ప్రేక్షకపాత్ర ఎందుకు వహించారు

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్

3

## లిక్కర్ స్కాం కేసులో కొత్త ట్విస్ట్..

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఇటు తెలంగాణ రాజకీయాల్లోనూ లిక్కర్ స్కాం కేసు ప్రకంపనలు సృష్టించింది. అయితే, ఈ కేసులో తాజాగా కొత్త కోణం బయటకు వచ్చింది. లిక్కర్ కేసు దర్యాప్తులో అధికారులు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు బయటకు వచ్చాయి. వివరాల ప్రకారం.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో ట్విస్ట్ బయటకు వచ్చింది. కేసు దర్యాప్తులో అధికారులు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ ఖత్రీపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఖత్రీతో పాటుగా అప్పర్ డివిజన్ క్లర్క్ నితేష్ కోహర్, క్లారిడ్జెస్ హోటల్స్ సీఈవో విక్రమాదిత్య, ఎయిర్ ఇండియా ఉద్యోగి దీపక్ సాంగ్వాన్, అమన్దీప్ సింగ్ ధాల్, బీరేందర్ పాల్ సింగ్, ప్రవీణ్ కుమార్ వాట్స్‌పైకూడా సీబీఐ కేసు ఫైల్ చేసింది. అయితే, సదరు అధికారి లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. రూ.5కోట్లు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

## డిసెంబర్‌లోనే లోక్‌సభ ఎన్నికలు

- పాలక బిజెపి అడుగులు వేస్తోందన్న మమతా బెనర్జీ

కోల్‌కతా, ఆగస్టు 28 : ఈ ఏడాది డిసెంబర్‌లోనే లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేందుకు పాలక బీజేపీ పావులు కదుపుతున్నదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం కోసం కాషాయ పార్టీ అన్ని హెలికాప్టర్లను బుక్ చేసిందని చెప్పారు. మమతా బెనర్జీ సోమవారం టీఎంసీ యువజన విభాగం చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ మూడోసారి అధికార పగ్గాలు చేపడితే దేశం నిరంకుశ పాలనలోకి నెట్టబడుతుందని దీదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లోనే సార్వత్రిక ఎన్నికలకు వెళ్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇతర పార్టీలకు అవకాశం లేకుండా ఎన్నికల ప్రచారం కోసం దేశవ్యాప్తంగా హెలికాప్టర్లను ఆ పార్టీ బుక్ చేసిందని దీదీ పేర్కొన్నారు. ఇప్పటికే మతాల మధ్య చిచ్చు రేపిన బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని అది విద్వేష జాతిగా మార్చేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో మూడు దశాబ్దాల సీపీఎం పాలనకు తాను పాతరేశానని, అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తలు గోలీ మారో నినాదాలు చేశారని, వర్సిటీలో విద్వేష నినాదాలు చేసిన వారిని అరెస్ట్ చేయాలని పోలీసులకు సూచించినట్టు ఆమె తెలిపారు.

## ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా వాదనలు

- కాశ్మీర్ లెక్చరర్ అహ్మద్ భట్‌పై వేటు
- వ్యవహారంపై వివరాలు కోరిన సుప్రీం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో నేరుగా వాదించిన జమ్ముకశ్మీర్ ప్రభుత్వ లెక్చరర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. జమ్ముకశ్మీర్‌లో రద్ద యిన ఆర్టికల్ 370 ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిసన్లపై సుప్రీం కోర్టులో రోజువారీ విచారణ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్ విద్యా విభాగానికి చెందిన లెక్చరర్ జహూర్ అహ్మద్ భట్ కూడా ఈ రద్దును వ్యతిరేకిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమం లోనే ఆగస్టు 24న ఆయన విచారణకు హాజరయ్యారు. స్వయంగా లా డిగ్రీ పట్టా కలిగిన భట్, తన పిటిషన్‌పై తానే వాదనలు వినిపించుకున్నారు. అయితే ఇది జరిగిన మరుసటి రోజే భట్ విధుల నుంచి సస్పెండ్ అయ్యారు. ఈమేరకు ఆగస్టు 25న జమ్ముకశ్మీర్ విద్యా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సోమవారం విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించింది. ఆయనను ఎందుకు సస్పెండ్ చేశారో కనుక్కోవాలంటూ అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల తుషార్ మెహతాను ఆదేశించింది. వెంటనే జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది. దీనికి ఎస్జీ తుషార్ మెహతా స్పందిస్తూ లెక్చరర్ సస్పెన్షన్ వెనుక పలు కారణాలు ఉన్నాయని తెలిపింది. ఆయన తరచూ విభిన్న కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఆ విషయాలన్నీ కోర్టుకు సమర్పిస్తాం అని తెలిపారు.

## కాళేశ్వరంపై సందేహాలన్నీ తీర్చండి

(మొదటిపేజీ తరువాయి)

సత్వరమే అనుమతులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తాజాగా షెకావత్ స్పందించారు. మంత్రి హరీశ్రావు స్వయంగా లేఖ రాశారు. సీడబ్ల్యూసీ లేవనెత్తిన ప్రశ్నలకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వివరణలు అసంపూర్ణంగా ఉన్నాయని, అన్ని అంశాలపై సమగ్ర సమాధానాలను ఇవ్వాలని లేఖలో కోరినట్టు తెలిసింది. ఆ వెంటనే ప్రాజెక్టుకు అనుమతుల జారీ ప్రక్రియను పునరుద్ధరిస్తామని కూడా తెలియజేసినట్టు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తైన నాటి నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టు నిర్వహణ, మరమ్మతులకు చేసిన వ్యయం, గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్టు యూనిట్కు రూ.3 చొప్పున విద్యుత్ సరఫరాకు తెలంగాణ ఈఆర్సీ అనుమతి ఇచ్చిందా? ప్రస్తుత విద్యుత్ చార్జీలు ఎంత? విద్యుత్ చార్జీల భారం దృష్ట్యా భవిష్యత్తులో ప్రాజెక్టు ఆర్థికంగా మనుగడ సాధిస్తుందా? ప్రాజెక్టు సుస్థిర మనుగడకు ఉన్న ఆర్థిక వనరులు ఏమిటి ? ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ఎంత? రుణాలు, వడ్డీల రేట్లు ఎంత? తదితర వివరాలను అందజేయాలని కోరుతూ గతేడాది సెప్టెంబర్ 29న రాష్ట్ర ప్రభుత్వానికి సీడబ్ల్యూసీ లేఖ రాసింది. గతేడాది జూలైలో గోదావరికి వచ్చిన వరదల్లో మేడిగడ్డ, అన్నారం పంప్హౌస్లు ఎందుకు మునిగాయి? పంప్హౌస్లు, సర్వీస్ బే ఎత్తుఎంత? జలాశయాల ఎఫ్ఆర్ఎల్ ఎంత? లాంటి సాంకేతిక అంశాలపై కూడా ఆరా తీసింది. అదనపు టీఎంసీ పనులకు సంబంధించిన అన్ని కాంపోనెంట్ల డిజైన్లను సమర్పించాలని సూచించింది. దూర ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణాలు, ప్రాజె క్టు కాస్ట్ బెనిఫిట్ రేషియో వివరాలనూ అడిగింది. సీడబ్ల్యూసీ అడిగిన సమాచారం చాలావరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందికరంగా ఉండడంతో వివరాలు క్లుప్తంగా అందజేసినట్టు తెలిసింది. కాగా ఈ సమాచారంపై సంతృప్తి చెందకపోవడంతోనే అదనపు టీఎంసీ పనులకు అనుమతుల జారీ ప్రక్రియ ను సీడబ్ల్యూసీ నిలుపుదల చేసినట్టు సమాచారం.

# గాంధీభవన్‌లో రైతు గోస

- రాష్ట్రంలో భూమి హక్కులు, దళితుల భూముల వేలం,
- ఇటీవలి పంట నష్టంపై చర్చ
- తమ సమస్యలను, ఆవేదనను వివరించిన రైతులు
- ఠాక్రే, కోదండరెడ్డి, కిసాన్ సెల్ నేతలు హాజరు

ధరణితో భూమి హక్కుల సమస్య తలెత్తిన నిజమైన హక్కుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, వర్షాలతో నష్టపోయిన పంటలకు



హైదరాబాద్: రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనే డిమాండ్‌తో సోమవారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో 'రైతు గోస'కార్యక్రమం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే, ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి, జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కోదండరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, అన్ని జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు. పలు గ్రామాలకు చెందిన రైతులు, బాధితులు హాజరై తమ సమస్యను, ఆవేదనను వివరించారు. ధరణితో భూమి హక్కుల సమస్య తలెత్తిన నిజమైన హక్కుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, వర్షాలతో నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం ఇవ్వాలని.. దళితులు భూములను లాక్కోవడం ఆపేయాలని, తీసుకున్న భూములను 15 రోజుల్లో తిరిగి ఇవ్వాలని కార్యక్రమంలో తీర్మానించారు.

### రైతులను నట్టేట ముంచిన సర్కారు

బీఆర్ఎస్ ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందని, దేశంలో పంటల బీమా పథకం లేని రాష్ట్రం ఒక్క తెలంగాణనేనని అన్వేష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు భూములిస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని లాక్కుని పెద్ద కంపెనీలకు అమ్ముతోందని, రైతులను బజారున పడేస్తుందని ధ్వజమెత్తారు.

ధరణి వచ్చాక లక్షలాది మందికి భూమి హక్కులు రాలేదన్నారు. భూసర్వే జరగకుండా భూమి హక్కుల సమస్య పరిష్కారం కాబోదని స్పష్టం చేశారు. ఇప్పటికే 9 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ రైతులకు సమస్యలు వచ్చినా ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అన్ని మండలాల్లో కిసాన్ కాంగ్రెస్ నిర్మాణంతో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## గ్యారంటీ కార్డుతో ప్రజల్లోకి..

(మొదటిపేజీ తరువాయి)

బీసీలకు కేటాయిస్తామని చెప్పారు. త్వరలోనే బీసీ, మైనార్టీ, మహిళా డిక్లరేషన్లను ప్రకటిస్తామన్నారు.

### 'లెఫ్ట్'కు తలుపులు మూయలేదు

లెఫ్ట్ పార్టీలతో పొత్తు అంశంపై ఠాక్రే మాట్లాడారు. 'లెఫ్ట్ పార్టీలతో మేం మాట్లాడాం. వారు మాతో మాట్లాడారు. కానీ ఇదంతా అనధికారికమే. అధికారికంగా ఇంకా చర్చలు ప్రారంభం కాలేదు. లెఫ్ట్ పార్టీలకు మా తలుపులు మూసి ఉంచలేం. ఎందుకంటే వారు ఆర్ఎస్ఎస్, బీజేపీ కాదు. ఇండియా కూటమిలో భాగస్వాములు. అయినా వారితో చర్చలు జరపాల్సింది నేను కాదు.

పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత వారితో చర్చిస్తారు. అప్పుడే చర్చలు అధికారికంగా ప్రారంభమైనట్టు లెక్క. అప్పటివరకు వచ్చే వార్తలన్నీ ఊహాగానాలే.. అని పేర్కొన్నారు. వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే విషయం గురించి రాష్ట్రస్థాయిలోని తమకు అవగాహన లేదన్నారు. వీలైనంత త్వరగా పార్టీ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

## కేసీఆర్ ఖేల్‌ఖతం.. బీఆర్ఎస్ దుకాణ్ బంద్

హైదరాబాద్, ఆగస్టు 28 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల వేదికగా విడుదల చేసిన దళిత డిక్లరేషన్‌పై అధికార పక్షం చేస్తున్న విమర్శలకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తమ డిక్లరేషన్ దళితుడిని సీఎం చేస్తానని మోసగించడం లాంటిది కాదని ఎద్దేవా చేశారు. దళిత సీఎంను చేస్తామని గద్దెపై కూర్చుకున్న వారి విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు. గిరిజన జీవితాలలో గుణాత్మక మార్పునకు కన్ఫర్మేషన్ అని రేవంత్ తెలిపారు. మా డిక్లరేషన్ దళిత గిరిజన జీవితాలలో గుణాత్మక మార్పునకు కన్ఫర్మేషన్. మా డిక్లరేషన్‌లో దళితుడ్ని సీఎం చేస్తానని మోసం చేయడం లాంటిది లేదన్నారు. మా డిక్లరేషన్ ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేయడం లాంటిది కూడా కాదని రేవంత్ అన్నారు. మా డిక్లరేషన్ గిరిజన రిజర్వేషన్లు 12 శాతం చొప్పున పెంచుతానని మోసం చేయడం లాంటిది కాదన్నారు. మా డిక్లరేషన్ మద్దతు ధర అడిగిన గిరిజన రైతులను బందిపోట్ల కంటే ఘోరంగా బేడీలు వేసి అవమానించడం లాంటిది అంతకన్నా కాదన్నారు. మా డిక్లరేషన్ నేరెళ్ళ ఇసుక దోపిడీని ప్రశ్నించిన దళిత బీసీ బిడ్డల పై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం లాంటిది కాదన్నారు. మా డిక్లరేషన్? దళిత గిరిజనులకు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన అసైన్డ్ భూములను లాక్కుని రియల్ ఎస్టేట్ మాఫియాకు అమ్ముకోవడం లాంటిది అస్సలు కానేకాదన్నారు. మా డిక్లరేషన్ దళిత మహిళ మరియమ్మను లాకప్ డెత్ చేయించడం లాంటిది కాదన్నారు. మా డిక్లరేషన్? ఒకే కుటుంబంలో ముగ్గురు మంత్రి పదవులు తీసుకుని ఒక్క మాదిగకు కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడం లాంటిది కాదన్నారు. మా డిక్లరేషన్ ఎబిసిడి వర్గీకరణ చేయకుండా మోసం చేయడం లాంటిది కూడా కాదని అన్నారు. మా డిక్లరేషన్ దళితబంధు పథకంలో 30 శాతం కమీషన్లకు కక్కుర్తిపడే రాబందుల లాంటిది కాదన్నారు. అందుకే యావత్ తెలంగాణ గుండె చప్పుడు ఒక్కటే అన్నారు. ఫైనల్‌గా 'కేసీఆర్ ఖేల్ ఖతం బీఆర్ఎస్ దుఖాన్ బంద్' అనే నినాదాన్ని ఇచ్చారు.

## కేసీఆర్ మళ్లీ వస్తే కష్టాలే

(మొదటిపేజీ తరువాయి)

అమ్మకాలతో భారీ స్కాం చేయాలని కల్వకుంట్ల కుటుంబం ప్లాన్ చేస్తుందని విమర్శించారు. గద్దెపై రాబందులు బియ్యం అమ్ముకుంటున్నారని.. గద్దె కింద పందికొక్కులు బియ్యం తింటున్నాయంటూ విరుచుకుపడ్డారు. సీఎం కేసీఆర్ దద్దమ్మ.. సోమరిపోతు అంటూ వ్యాఖ్యలు చేశారు. కల్వకుంట్ల వాళ్ళకంటే పందికొక్కులు నయమన్నారు. బియ్యం బ్లాక్ మార్కెట్ దందాలో కేటీఆర్ మునిగిపోయారన్నారు. నిజామాబాద్‌లో కవిత ఎక్కడ పోటీ చేసినా మూడో స్థానానికి పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రికి ధాన్యం అమ్మకాలపై అవగాహన లేదని ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఎవ్వరికి ఓటేసినా చివరికి గెలిచేది మాత్రం తానే అంటూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు రేపుతున్నాయి. దీంతో ఆయన మరో సారి స్పందించారు. సోమవారం ఆయన తన వ్యాఖ్యలపై మీడియాకు వివరణ ఇచ్చారు. తాను ఈవీఎం అనలేదని, బటన్ అనలేదన్నారు. ఓ జర్నలిస్ట్ అన్న మాటలకు నువ్వు ఒక్కడివే ఎవరికైనా ఓటేస్తే నేనే గెలుస్తానని అన్నట్లు చెప్పారు. కొందరు తన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కవిత నిజామాబాద్‌లో పోటీ చేస్తే మూడో స్థానంలో ఉంటుందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, కేసీఆర్ కోటి టన్నుల ధాన్యాన్ని అమ్ముకునేందుకు సిద్ధం అవుతున్నారని విమర్శించారు. తెలంగాణలో రెండున్నర వేల మంది రైసు మిల్లర్లు ఉన్నారని, వారి పొట్ట కొట్టేందుకు కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వెయ్యి కోట్ల టర్నోవర్, వంద కోట్ల లాభం ఉంటేనే మిల్లర్లు టెండర్లలో పాల్గొనాలని నిబంధనలు పెట్టారని ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం సాయం చేసినా కేసీఆర్ నిర్లక్షం వల్లే రాష్ట్రంలో ధాన్యం తడిసి ముద్దయిందన్నారు. కనీసపు మద్దతు ధరకే రైస్ మిల్లర్లు ధాన్యం కొనేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతులను, రైస్ మిల్లర్లకు కాపాడుకోవాలన్నారు. బ్లాక్ మార్కెట్లో కేటీఆర్ ఆరితేరారని విమర్శించారు. మరోసారి కేసీఆర్ అధికారంలోకి వస్తే రైస్ మిల్లర్లన్ని మూతపడుతాయన్నారు. రైస్ మిల్లులను కాదని ధాన్యమంతా కార్పోరేట్ కంపెనీలకు అమ్ముకునేందుకు కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. సమయానికి ధాన్యం ప్రొక్యూర్ మెంట్ చేయలేక నష్టం జరిగిందని, ఫామ్ హౌజ్ సీఎం కేసీఆర్ ఏం చేస్తున్నారంటూ మండిపడ్డారు. కోటి టన్నుల ధాన్యాన్ని అమ్ముకొని వచ్చే డబ్బులతో ఎన్నికలలో ఖర్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కో ఎమ్మెల్యేకు ఎన్నికల ఖర్చుల కోసం రూ.40 కోట్లు ఇవ్వాలని చూస్తున్నారని విమర్శించారు. గాదెల్లో ఉన్న బియ్యాన్ని రాబందులు అమ్ముకుంటున్నాయని అన్నారు. రాబందుల కంటే గాదెల కింద పందికొక్కులు నయం అని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం కన్న పందికొక్కులు నయమని ధర్మపురి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నిజామాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. 'నోటాకు ఓటు వేసినా నేనే గెలుస్తా.. కారు గుర్తుకు ఓటేసినా నేనే గెలుస్తా.. హస్తం గుర్తుకు ఓటేసినా నేనే గెలుస్తా..' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. మరో మూడు నెలల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో అధికార బీఆర్ఎస్ ధర్మపరి వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం చెప్పింది. బీజేపీ గెలుపుపై అనుమానం రేపుతున్నాయని ఇతర పార్టీల నాయకులు విమర్శించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. బీజేపీ నాయకులపై న్యాయబద్ధంగా చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో తప్పుడు భావన కలుగుతుందన్నారు. ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. అర్వింద్ వ్యాఖ్యలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు.

## రెండ్రోజుల పాటు ముంబైలో ఇండియా కూటమి భేటీ



- తదుపరి భేటీలో వచ్చే ఎన్నికలపై చర్చ
- మరో 8 ప్రాంతీయ పార్టీలను ఆకర్షించే యత్నాలు
- భేటీలో కన్వీనర్‌తో పాటు, లోగో నిర్ణయించే అవకాశం

ముంబై, ఆగస్టు 28 : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా 26 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి ఈనెల 31, సెప్టెంబర్ 1న ముంబైలో తదుపరి సమావేశం కావాలని నిర్ణయించింది. బెంగళూరు సమావేశం తరవాత ఇప్పుడు మరోమారు భేటీ కానుండడంతో అందరి దృష్టి దానిపై పడింది. మరికొన్ని విపక్ష పార్టీలు కూడా 'ఇండియా' కూటమిలో చేరబోతున్నాయంటూ అటు జేడీయూ, ఇటు కాంగ్రెస్ బహిరంగంగానే ప్రకటించడంతో ఏయే పార్టీలు ముంబై మీట్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి, ఎవరెవరితో కూటమి నేతలు సంప్రదింపులు సాగిస్తున్నారనే హాట్‌హాట్ చర్చ మొదలైంది. పంజాబ్‌లోని శిరోమణి అకాలీ దళ్ సహా మొత్తం 8 ప్రాంతీయ పార్టీలు ఇండియా కూటమితో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఆయా పార్టీల సమాచారం. అయితే ఇందులో తెలుగుదేశం, బిఆర్ఎస్, వైసిపి లేనట్లుగానే భావించాలి. ఇండియా కూటమిలో చేరేందుకు నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూతో శిరోమణి అకాలీదళ్ సంప్రదింపులు సాగిస్తోందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం పలు రాజకీయ పార్టీలతో చర్చలు సాగిస్తోందని తెలుస్తోంది. కొత్త భాగస్వాములను చేర్చుకోవడంపై రాహుల్‌గాంధీతో ప్రాథమిక చర్చలు జరిగినట్టు సమాచారం.

ఇండియా బ్లాక్ ముంబై సమావేశంలో పలు అంశాలపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోనున్నట్లు చెబుతున్నారు. లోగో, సీట్ల పంపకం సహా పలు వ్యూహాత్మక, కీలక అంశాల మీద అవగాహనకు రానున్నారు. కూటమికి సమన్వయ కమిటీ నియామకం, కన్వీనర్ ఎన్నిక కూడా జరిగే వీలుంది. ఆయా పార్టీలకు చెందిన అగ్రనేతలు సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించడంపై కూడా సమావేశం లో నిర్ణయం తీసుకోనున్నారు. 11 మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి, గాంధీ జయంతి తర్వాత దేశవ్యాప్తంగా సంయుక్త విపక్ష పార్టీల ర్యాలీలను గణనీయంగా నిర్వహించనున్నారు. ముంబై సమావేశంలో 'ఇండియా' కూటమి కన్వీనర్‌గా ఎవరిని ఎంపిక చేసే అవకాశం ఉందనే అంశంపై కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కన్వీనర్ బాధ్యత జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు అప్పగించే అవకాశాలున్నాయని బలంగా వినిపిస్తుండగా, తాను ఏ పదవి కోరుకోవడం లేదని నితీష్ సోమవారం ప్రకటించారు. వేరే నేతకు ఆ బాధ్యత అప్పగించాలని కూడా సూచించారు. దీంతో కూటమి కన్వీనర్‌గా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేరు కొత్తగా తెరపైకి వచ్చింది.

## బీజేపీకి చరిత్ర లేదు.. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు

హైదరాబాద్, ఆగస్టు 28 (మనం న్యూస్): 'తెలంగాణలో బీజేపీకి చరిత్ర లేదు.. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు.. చరిత్ర, భవిష్యత్తు ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే..' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. కాంగ్రెస్ సభను ప్రస్తావిస్తూ.. 'అది డిక్లరేషన్ సభ కాదు, అధికారం రానే రాదనే భావనతో జరిపిన ఫ్రస్టేషన్ సభ' అని ఎద్దేవా చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ట్వీట్ చేశారు. 'కర్ణాటకలో కనీసం రేషన్ ఇవ్వలేని కాంగ్రెస్ తెలంగాణ కొచ్చి డిక్లరేషన్ ఇస్తే నమ్మేదెవరు? మీ 12 గ్యారెంటీలకు విలువ ఎక్కడిది? చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ ప్రజలకు అన్నీ తెలుసు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట విజన్ లేని కాంగ్రెస్ ఇచ్చిన డజన్ హామీలు గాలిలో దీపాలే..' అని కేటీఆర్ విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా ఎస్సీలు ఎస్టీలు వెనుకబడి ఉన్నారంటే ఇందుకు ప్రధాన దోషి కాంగ్రెస్ పార్టీయే. దళితులు, గిరిజనుల విషయంలో కాంగ్రెస్ దశాబ్దాల పాటు చేసిన పాపం ఆ పార్టీని మరో వందేళ్లయినా శాపంలా వెంటాడుతూనే ఉంటుంది. కర్ణాటకలో నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి పాలించే ఎబిలిటీ, ప్రజల్లో క్రెడిబిలిటీ లేదు..' అని మంత్రి విమర్శించారు.

## దళితులను వంచించిన చరిత్ర కాంగ్రెస్‌దే

(మొదటిపేజీ తరువాయి)

చేయడం అర్రస్ పాట పాడినట్టు ఉందని, రాజకీయం కోసం తప్ప దళితుల కోసం చేసేదేమీ లేదని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. ఇన్ని రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏమి చేసిందని ప్రశ్నించారు. రైతుల కోసం బీజేపీ మీటింగ్ పెట్టడం ఆ సభకు, అమిత్ షా రావడం చూస్తుంటే హంతకుడే రైతులకు సంతాపం తెలిపినట్టుందని ఎమ్మెల్సీ కవిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దళితుల కోసం పనిచేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, కర్ణాటకలో ఆర్థిక పరిస్థితిని కుంటి సాకుగా చెప్తూ ఉచిత పథకాలను ఎత్తివేసిందని అన్నారు. తెలంగాణలో ప్రారంభించిన రైతు బంధును కాపీ కొట్టిన మోడీ ప్రభుత్వం తొలుత 13 కోట్ల మందికి రైతు బంధు ప్రారంభించి ఇప్పుడే 2.5 కోట్ల మందికే ఇస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందరికీ ఇస్తున్నామన్నారు. బీజేపీ మోటర్లకి మీటర్లని పెట్టాలని చూస్తుందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు లేరని కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీఎం అభ్యర్థి కేసీఆర్ పునరుద్ఘాటించారు. షబ్బీర్ అలీని గంప గోవర్ధన్ నాలుగు సార్లు ఓడించారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కామారెడ్డిలో కేసిఆర్ పోటీ చేస్తారని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చి ఎస్సీ డిక్లరేషన్ చేయడం అర్రస్ పాట పాడినట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఎస్సీలను ఎన్నో ఏండ్లు పేదరికంలో ఉంచిన చరిత్ర కాంగ్రెస్‌ది అని మండిపడ్డారు. ఆ పార్టీ రాజకీయ లబ్ధికోసం చేసే ఎత్తుగడలు తప్ప దళితుల కోసం చేసేదేమీ లేదన్నారు. ఇన్ని రోజులు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏం చేసిందని ప్రశ్నించారు. రైతుల కోసం బీజేపీ మీటింగ్ పెట్టడం, ఆ సభకు అమిత్ షా రావ డం, హంతకుడే రైతులకు సంతాపం తెలిపినట్టుందని మండిప డ్డారు. మోటర్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు. దళితుల కోసం పనిచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అదే కర్ణాటక రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని కుంటి సాకుగా చెప్తూ ఉచిత పథకాలను ఎత్తి వేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన రైతు బంధును కాపీ కొట్టి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం.. 13 కోట్ల మందికి రైతు బంధు ప్రారంభించి 2.5 కోట్ల మందికే ఇస్తున్నారు. రాష్ట్రంలో మాత్రం అందరికీ ఇస్తున్నా మని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుం టున్నారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులే లేరన్నారు.

## గ్యాదరి మధ్యంతర అప్లికేషన్ కొట్టివేత

హైదరాబాద్: తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్కు హైకోర్టు షాకిచ్చింది. తన ఎన్నిక చెల్లదంటూ ఇదే నియోజకవర్గ కాంగ్రెస్నేత అద్దంకి దయాకర్ దాఖలు చేసిన పిటిషన్ను కొట్టివేయాలని ఎమ్మెల్యే దాఖలు చేసిన మధ్యంతర అప్లికేషన్ (ఐఏ)ను ఉన్నత న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. ఈ కేసులో సాక్షుల తుదిజాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 4కు వాయిదా వేసింది. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా గ్యాదరి కిశోర్, కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్ పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో కిశోర్ విజయం సాధించారు. అయితే కిశోర్ ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్లో తప్పుడు సమాచారం ఇచ్చారని, పోలైన ఓట్లకు, ఈవీఎం, వీవీప్యాట్ల లెక్కల్లో తేడాలున్నాయని పేర్కొంటూ దయాకర్ 2019లో హైకోర్టులో ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు.

# అందోళన వద్దు..హుస్నాబాద్ మనదే

- ఎమ్మెల్యే అసమర్థుడు
- పదేళ్ల గడుస్తున్న గౌరవెల్లిని ప్రారంభించలేదు
- ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చారో చెప్పాలి
- సిద్దిపేటలో కలిపినపుడు ప్రేక్షకపాత్ర ఎందుకు వహించారు
- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్



హుస్నాబాద్, ఆగస్టు 28, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ కార్యకర్తలెవరూ అందోళన చెందవద్దు అని హుస్నాబాద్ టిక్కెటు కాంగ్రెస్ పార్టీదే అని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశాన్ని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఇటీవల మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పార్లమెంట్ సభ్యుడిగా నేను చేసిన అభివృద్ధి ఎంటని ఆయన ప్రశ్నించడం జరిగిందన్నారు. కరీంనగర్ లోక్‌సభ ప్రాతినిధ్యం వహించినపుడు చేసిన అభివృద్ధికి సంబంధించిన వివరాలను మీడియా ముఖంగా మీకు తెలుపుతున్నాను ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అంటే గౌరవం. విద్యాసంస్థలకు అధినేతగా, వారంటే వారి కుటుంబ సభ్యులు పెద్దలు కెప్టెన్ లక్ష్మీకాంతరావు అంటే మరింత గౌరవం అన్నారు. ఉన్నది ఉన్నట్టుగా హుస్నాబాద్ ప్రజల సంక్షేమం కొరకు హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా మీరు సమర్థవంతంగా వ్యవహరించలేదని చెప్పడానికి వంద కారణాలున్నాయి అన్నారు. వంద కారణాలను రుజువు చేస్తామని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా నేను ఏవరిని విమర్శించడం లేదన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యుడిగా, అధికార పార్టీ ఎమ్మెల్యేగా హుస్నాబాద్ నియోజకవర్గానికి మీరు చేసిన అభివృద్ధి ఏందని ప్రశ్నిస్తున్నమన్నారు. పెన్షన్‌లు, సీఎం రిలీఫ్ ఫండ్, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు ఇవ్వడం అభివృద్ధి కాదన్నారు. పక్కన ఉన్నటువంటి సిద్దిపేట నియోజకవర్గంలాగా హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి పరచలేదన్నారు. పేద ప్రజలకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇప్పించారో చెప్పాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురి అవుతున్నాయని మనం తెలంగాణ సాధించుకున్నామని తెలంగాణ కోసం కొట్లాడటం జరిగిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ హయంలోనే టన్నెల్‌తో సహ కాలువ పనులు కూడా 80 శాతం అప్పుడే పూర్తయ్యాయి అన్నారు. టీఎంసీల పెంపకం వల్ల మరికొంత ముంపుకు గురైతే ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించలేని అసమర్థుడు ఎమ్మెల్యే అని పొన్నం అన్నారు. భూనిర్వాసితులతో దురుసుగా ప్రవర్తించి నీ ఓటర్లే అయినప్పటికి వాళ్ల పట్ల మీరు వ్యవహరించిన తీరు ప్రజలందరికి తెలుసు అన్నారు. సమర్థవంతమైన ఎమ్మెల్యేగా ఉంటే సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్‌ను కలిపినపుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. రాజకీయానికి తలొగ్గి, మీ సమర్థత లేదు కాబటే నిస్సహయిలుగా ఈ ప్రాంత ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా సిద్దిపేటలో కలిపితే ప్రేక్షకపాత్ర వహించడం మీ అసమర్థతకు కొలమానం కాదా అన్నారు. పార్లమెంట్ సభ్యుడికి సంబందించి గతంలో ఎంపీగా ఉన్న వినోద్, ప్రస్తుత బండి సంజయ్‌కు మార్కలకు పార్లమెంట్ అభివృద్ధి పై చర్చకు రమ్మని పోస్టు పంపితే కనీసం దానిని మీ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ దానిని తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్‌కుమార్ మాత్రం తీసుకున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యుడు పోటీ పడి పని చేయలేదని ఆయన విమర్శించారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత సమర్థత అనేటువంటిది నియోజకవర్గ ప్రజల సమస్యలు అత్యంత ప్రాముఖ్యటువంటిదన్నారు. పెద్ద మెజారిటీతో ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలు చెప్పుకోదలిచినటువంటి విద్యాసంస్థలు, పారిశ్రామిక వ్యవస్థలను తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే అభ్యర్థిగా అప్లికేషన్ పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాక ముందు గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కడతా ఏవడు అడ్డం వస్తాడో చూస్తా అన్న కేసీఆర్ పది సంవత్సరాలైన ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కాలువలకు సంబంధించి ఎడమ కాలువ ప్రణాళిక లేదన్నారు. ప్రాజెక్టులో నింపిన నీళ్లు ఎక్కడికి పోవాలంటూ ఆయన ప్రశ్నించారు. టూరిస్టు ప్రాజెక్టు తీసుకువచ్చారా, సర్వాయి పాపన్న గుట్టకు సంబంధించి ఏమైనా గొప్ప కార్యక్రమం తీసుకున్నారా అన్నారు. హుస్నాబాద్‌లో చారిత్రాత్మకమైన ఎల్లమ్మ టెంపుల్, కొత్తకొండ వీరభద్రడు, పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయాలను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మంత్రి హరీశ్‌రావు హమీ ఇచ్చిన ఆడిటోరియం జి.వో.ను ఎందుకు తీసుకురాలేదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఏవరితో పొత్తులుండవు అని చెప్పిన మీ నేత ఇప్పుడు పొత్తులకు ఎందుకు అహ్వానం పలుకుతున్నారని ''మనం'' అడగగా జాతీయ రాజకీయాల్లో భాగంగా ఇండియా అనే కూటమి ద్వారా అన్ని రాజకీయ పార్టీలు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్‌ను గద్దె దించడానికి స్నేహపూర్వక వాతావరణం ఉంటది తప్ప నియోజకవర్గాలు వారి అడిగినట్టు ఇవ్వడమో వీళ్లు అడిగినట్టు ఇవ్వడమో ఉండదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మాత్రం కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి ఉంటాడు పోటీ చేస్తాడని కార్యకర్తలకు తెలుపుతున్నాని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, కరీంనగర్ జిల్లా అధికార ప్ర తినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, మం ద ధర్మయ్య, కంది తిరుపతిరెడ్డి, జంగపల్లి అయిలయ్య, కౌన్సిలరులు వల్లఃపు రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు వె న్న రాజు, పూదరి వేణుగోపాల్ గౌడ్, పోలు శ్రీనివాస్, దూలం శ్రీనివాస్ గౌడ్, పున్న సది, బూరుగు కిష్టస్వామి, గట్టు ప్రశాంత్, తదితరులు న్నారు.

### కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు

హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి పార్టీ నాయకత్వం సిపిఐ నాయకత్వంతో చర్చలు జరిపినటువంటి వార్తల్లో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ అందోళనతో ఉన్నారు. కార్యకర్తలందరూ అధైర్యపడొద్దు అన్నారు. తప్పకుండా అధిష్టానంతో మాట్లాడుతాం చాలా కాలంగా పొత్తుల వాళ్ల జరుగుతున్న లాభ, నష్టాలను పార్టీకి వివరిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీని, భారత రాష్ట్ర సమితిలను ఓడించడానికి అందరితో కలిసిపోవాల్సిన అవసరం ఉన్న మేము దానికి సంబంధించిన విషయంలో ఎక్కడ కూడా ఆ విధానాన్ని వ్యతిరేకించక గెలుపు, స్థానికత, అక్కడ ఉండబడే అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం చేయాల్సి ఉంటుందనే మాట పార్టీ నాయకత్వానికి చెబుతాం అన్నారు. గత 30 సంవత్సరాల కాంగ్రెస్ నాయకుడిగా అధిష్టానాన్ని కోరుతానని ఆయన తెలిపారు. మేము ఏవరికి వ్యతిరేకం కాదన్నారు. వాళ్లకు కూడా అందరికి అనేకసార్లు భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యకర్తల అభీష్టాన్ని కాపాడేలా రాష్ట్ర నాయకత్వం, ఢిల్లీ నేతలకు వివరిస్తా అన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడలు ప్రారంభం




నంగునూరు, ఆగస్టు 28, మనం న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్ – 14, అండర్ – 17 బాలబాలికల మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పాఠశాల క్రీడలను మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డిలు సోమవారం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి శారీరక ధారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. గెలుపు ఓటములను సహజంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మయోజు పద్మ, ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, నాయకులు ఎనగందుల యాదగిరి, అనగోని పర్శరాములు గౌడ్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రాములు, ఫిజికల్ డైరెక్టర్ రాజమౌళి, పిఈటిలు రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రశాంతి నరేష్, రాజు, రమేష్, ఉపాధ్యాయులు ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పూజలు



కొండపాక, ఆగస్టు 28, మనం న్యూస్: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కొండపాక మండలం దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి సిద్దిపేట కోమటి చెరువులో జరిగిన డ్రోన్ షోలో పాల్గొన్న మంత్రి దారి మధ్యలో ఉన్న దుద్దెడ దేవాలయం వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహదేవ్‌పూర్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ప్రతినిధులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు బాలచందర్ గౌడ్, పెద్దెంకుల శ్రీనివాస్ గౌడ్, ఆరెపల్లి శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య ఉన్నారు.

## విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి

- జేఏసి కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి



చేర్యాల, ఆగస్టు 28, మనం న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై సెప్టెంబర్ 2న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌కు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సహకరించాలని జేఏసికో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం చేర్యాల పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ సాధన కోసం గత కొన్ని సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు సబ్బండ వర్గాలు ఏకమై పోరాటాలు నిర్వహిస్తుంటే అధికార పాలకవర్గం డివిజన్ అంశాన్ని నిరక్ష్యం చేస్తుందన్నా. కనీసం స్పందించకుండా చేర్యాల ప్రాంతంపై వివక్ష చూపిస్తుందన్నారు. డివిజన్ ఏర్పాటు కోసం సెప్టెంబర్ 2న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నామని, దీనికి అన్ని వర్గాల ప్రజలు, విద్యాసంస్థలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు అందె అశోక్, మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్, పట్టణ కన్వీనర్ తాడెం ప్రశాంత్, జేఏసి మండల నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, బండారి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులు

- 20 రోజులుగా కరుణించని వరుణుడు
- ఆందోళనలో మొక్కజొన్న, పత్తి రైతులు



కొండపాక, ఆగస్టు 28, మనం న్యూస్: గత 20 రోజుల నుండి వరుణుడు కరుణించకపోవడంతో మొక్కజొన్న, పత్తి చేలు పూర్తిగా ఎండిపోతున్నాయి. 20 రోజుల క్రితం ఏకధాటిగా కురిసిన వర్షాలకు రైతులు సంతోషంతో నాట్లు వేశారు. కాగా 20 రోజుల నుండి వర్షం పడకపోవడంతో ఏపుగా పెరిగిన మొక్కజొన్న, పత్తి చేలు ఎండిపోగా నాట్లు వేసిన వరి చేను నీరు అందక రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. మండల వ్యాప్తంగా అత్యధిక శాతం వరి వేసినప్పటికీ కొన్ని గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న సాగు చేశారు. 20 రోజుల నుండి వర్షం పడకపోవడంతో నీటి తడులిచ్చేందుకు అందుబాటులో లేని చెలక భూములు పత్తి, మొక్కజొన్న పూర్తిగా ఎండిపోయాయి. నల్లరేగడి నేలలో మాత్రం కొంత వరకు పైరు ఆశాజనకంగా ఉన్నప్పటికీ మరో నాలుగు రోజులు వర్షాలు కురియకపోతే అవి కూడా చేతికి అందకుండా పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగిలో రాళ్లవానకు పూర్తిగా నష్టపోయిన రైతులు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందుతుందని ఆశతో ఉన్నప్పటికీ ప్రభుత్వం నష్టపరిహారం అందించలేదు. ఈ పంటైనా చేతికి అందివస్తుందనే ఆశతో సాగు చేస్తే వరుణుడు కరుణించకపోవడంతో రైతన్న దిక్కుతోచని స్థితిలో కాలం వెల్లదీస్తున్నాడు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లోకి భారీ వలసలు

- మూడవసారి ముఖ్యమంత్రి కానున్న కేసీఆర్
- బిఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే రసమయి సాదర స్వాగతం



బెజ్జంకి, ఆగస్టు 28, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎతున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బేగంపేట, తలారివానిపల్లి గ్రామాలకు చెందిన బీజేపి, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు సుమారు వంద మంది బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ విజయానికి యువత కృషి చేయాలని, కాంగ్రెస్ విధానం మూడు గంటల కరెంటు, బిఆర్ఎస్ విధానం మూడు పంటలకు కరెంటు అని, కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే రైతు వ్యతిరేక విధానాలు ప్రవేశపెడుతామంటుందని, అలాంటి పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతుబాంధవుడు సీఎం కేసీఆర్ అని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటుతోపాటు మూడు కాలాల పాటు నీరు అందించి వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి భారీగా పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. ప్రజలంతా ముచ్చటగా మూడవసారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా నిలబెట్టనున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో రాజాబాబు, అన్నాజి వెంకటేష్ (చిన్న), మెరుకు రజనీకాంత్, కొరివి అమర్, పవన్, ప్రవీణ్, కర్న సంపత్, సపిల్, సుంకె రమేష్, ఏల రాంబాబు, బిట్ల సాయి, దేవరాజు, భోజ అశోక్, ఏల రాజు, ఏల శ్రీకాంత్, సుంకె బాబు, వెన్న అఖిల్, అక్షయ్, అనిల్, పబ్బతి రజనీకాంత్, సాగర్, శ్రీను తదిత రులు చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, మండల అధ్యక్షుల పాకాల మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్త, సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి, రావుల మొండయ్య, వంకాయల సరిత నరేష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఏల శేఖర్‌బాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- సిద్దిపేట రూరల్ సిఐ చేరాలు, బెజ్జంకి ఎస్ఐ నరేందర్‌రెడ్డి



బెజ్జంకి, ఆగస్టు 28, మనం న్యూస్: రోజురోజుకు సాంకేతిక పెరుగుతున్న దృష్ట్యా సైబర్ నేరగాళ్లు సైతం కొంత పంథాలు అనుసరిస్తున్నారని, విద్యార్థులు మొబైల్ ఫోన్ వినియోగించే సమయంలో సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలని సిద్దిపేట రూరల్ సిఐ చేరాలు, బెజ్జంకి ఎస్ఐ నరేందర్‌రెడ్డిలు సూచించారు. సోమవారం బెజ్జంకి మండల వడ్లూరు బేగంపేట జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సిపి శ్వేత ఆదశాల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు ఆయా అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ముఖ్యంగా బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. నిత్యం సెల్‌ఫోన్ ఎక్కువగా వినియోగించే వారు అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా పూర్తిగా మోసపోతారని సూచించారు. మహిళల రక్షణకై జిల్లా వ్యాప్తంగా షీ టీమ్‌లు పని చేస్తున్నాయని, ఏదైనా అత్యవసరమైతే వెంటనే డయల్ 100, లేదా షీ టీమ్ వాట్సప్ నెంబర్ 87126 67434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 94946 39498 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట సర్పంచ్ సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులో చేరడానికి స్పాట్ అడ్మిషన్‌లు

కొండపాక, ఆగస్టు 28, మనం న్యూస్: కొండపాక మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ వృత్తి విద్య కోర్సులో చేరడానికి ఈనెల 29న స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రియదర్శిని తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్ సిజిటిలో 31 సీట్లు ఖాళీగా ఉన్నాయని, అలాగే ఇంటర్ బైపిసిలో 9 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సుతో భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు మరింత సమాచారం కోసం 89194 32377 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకు క్రీడా పోటీలు

- క్రీడల్లో గెలుపోటములు సహజమే
- ఎంపీపీ కొక్కుల కీర్తి



కోహెడ ,ఆగస్టు 28, (మనం న్యూస్): గ్రామీణ క్రీడాకారు లను వెలికితీసేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగు తుందని కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి అన్నారు. మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎస్.జి. ఎస్.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతా ల్లోని యువత ప్రతిభను వెలికి తీసేందుకు మండల స్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేసామన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లి కోహెడ మండలానికి మంచి పేరు తీసు కురావాలని ఆమె కోరారు. మండలంలోని విద్యార్థిని, విద్యార్థులు, యువత పోటీల్లో పాల్గోనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పావని, గేమ్స్ ఇంచార్జీ మహేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వేణుకుమార్, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా చిలివేరు శ్రీనివాస్‌రెడ్డి



బెజ్జంకి, ఆగస్టు 28, మనం న్యూస్: బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి సిద్దిపేట జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ని యామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, కరీం నగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీం నగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు పొన్నం ప్రభాకర్, సిద్ది పేట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డికి బెజ్జంకి మండల కాంగ్రె పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాక ర్‌రెడ్డికి, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపు తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎజ్జంకి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రొడ్డ మల్లేశం, సీనియర్ నాయకులు శీలం నర్సయ్య, లక్ష్మీపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర హరీష్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇచ్చే హామీలను కర్ణాటకలో అమలు చేయండి

- చేవెళ్ల సభలో ఇచ్చిన హామీలపై ఎమ్మెల్యే ఫైర్
- మల్లికార్జున ఖర్గే, రేవంత్ లకు చురకలు అంటించిన ఎమ్మెల్యే పట్నం
- మూడోసారి ముఖ్యమంత్రి గా కేసీఆర్ హాట్రిక్ ఖాయం

కోడంగల్ ఆగష్టు 28 మనం న్యూస్ : ఆదివారం రోజు చేవెళ్ల లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు దళిత బంధు 12లక్షల రూపాయలు, ఎస్సీ ఎస్టీ ల రిజర్వేషన్లు పెంపు వంటి వాటిపై కోడంగల్ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే చేవెళ్ల లో ఇచ్చిన హామీలను ముందుగా వారు అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అమలు చేయాలని హితవు పలికారు.దళిత బంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఉచిత విద్యుత్, రైతుభీమా, రైతు బంధు,ఇంటింటికి తాగునీరు అందించిన తర్వాత,తెలంగాణ లో హామీలు ఇవ్వాలని,అక్కడ ఇవేవీ అమలు చేయని వారు ఇక్కడ వచ్చి ఎలా హామీలు ఇస్తారని, మీరిచ్చే హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఏఐసిసి అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లకు హెచ్చరించారు. అరవై ఏండ్లు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదని పునరుద్ఘాటించారు. అమ్మకు అన్నంపెట్టనోడు పిన్నతల్లికి బంగారు గాజులు పెట్టిన సామెత గా కాంగ్రెస్ నాయకుల వ్యవహారం ఉందన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు స్కాంలు, కుంభకోణాలు తప్ప ప్రజాసంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి గా కేసీఆర్ అధికారం చేపట్టి రాష్ట్ర సంపదను పెంచి, పేదల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పాలనతో ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి అభ్యర్థి లేడని, ఎవరంతటా వారే ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం చేసుకుంటున్నారనీ, బిఆర్ఎస్‌లో మాత్రం కేసీఆర్ ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ నాయకులను ఎద్దేవా చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు దొంగ హామీలు ఇస్తున్నారని, దమ్ముంటే కర్ణాటకలో అమలు చేసి చూపించాలని చురకలంటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మధుసూదన్ యాదవ్, నరేష్, వాహబ్, తదితరులు పాల్గొన్నారు.

## పని చేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



బషీరాబాద్ ఆగస్టు 28 మనం న్యూస్ తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి. భీమప్ప భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సోమవారం రోజు హైదరాబాదులో వారి నివాస నందు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లోజీవన్గి గ్రామ కమిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు దస్తాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మహేందరరెడ్డిని కలిసిన తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్

- పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు



తాండూరు, ఆగస్టు 28 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సమాచార, గనుల భూగర్భ శాఖ మంత్రి మహేందర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. తాండూరు నియోజకవర్గానికి చెందిన నేతలు, అధికారులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు చెబుతున్నారు. తాజాగా సోమవారం తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ మంత్రి మహేందర్ రెడ్డిని కలిశారు. మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పౌరసరఫరాల(డిఎం)అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



యాలాల్ 28 ఆగస్టు మనం న్యూస్ ;వికారాబాద్ జిల్లా పౌర సరఫరాల అధికారిని(డి ఎం) అలవేలు మంగమ్మ ను జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యాలాల ఎంపీపీ తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా సంఘం ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిశారు. బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ.... జిల్లాలోని రైస్ మిల్లర్స్ సమస్యలను డిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. డీఎం ను కలిసిన వారిలో రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి నర్సింలు, కిరణ్ కుమార్, మహేష్ కుమార్, సలాం తదితరులు ఉన్నారు.

## పరిగిలో పర్యటించిన స్మిత సబర్వాల్



పరిగి ఆగస్టు 28 మనం న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకంపై అవగాహన కల్పించాలని మిషన్ భగీరథ కార్యదర్శి స్మిత సబర్వాల్ పేర్కొన్నారు. సోమవారము పరిగి మండల పరిధిలోని జాఫర్ పల్లి నీటి శుద్ధి ప్లాంట్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మిషన్ భగీరథ నీటినే తాగాలని తెలిపారు అందులోనే అన్ని రకాల మినరల్స్ ఉంటాయన్నారు.

## బిఆర్ఎస్ అధికార ప్రతినిధిగా డా.కన్నోజు వెంకటేశ్వర్లు



కోడంగల్, ఆగష్టు 28 మనం న్యూస్ : కోడంగల్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా సోమవారం రోజు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియమించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం డా' వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పార్టీ విధివిధానాలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధికి, మరియు త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమం లో పార్టీ నాయకులు మధుసూదన్ యాదవ్, దామోదర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్, ముదిగండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఔరేక్ బార్ కిసాన్ సర్కార్

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ఆగస్టు 28 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా,భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో సోమవారం నాడు కోట్ పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ కమిటీ బీఎస్పీ పార్టీ అధ్యక్షులు మహేందర్, నాయకులు యాదయ్య, ఖయ్యూం, ప్రశాంత్, తాజుద్దీన్ వారి అనుచరులు 40 మంది ఎన్కెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుక్కం లక్ష్మయ్య, శ్యాంసుందర్, నర్సింలు, మహేందర్ రెడ్డి, నర్సిములు, బిజెపి పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి వారి అనుచరులు 50 మంది మర్పల్లి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్, పోచయ్య,సురేష్, ప్రభాకర్, ప్రవీణ్ కుమార్ వారి అనుచరులు 20 మంది మొత్తం కాంగ్రెస్,బిజెపి, బిఎస్ పి పార్టీల నుండి 110 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతు



కు ఆనంద్, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... వారికి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రాలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత



ఎల్బీనగర్, ఆగస్టు 28 (మనం న్యూస్) : యూనిమోని సంస్థ నిర్వహిస్తున్న స్టూడెంట్ స్టార్స్ 2023 స్కాలర్ షిప్ కార్యక్రమంలో భాగంగా మే నెల -2023 లక్కీ డ్రా లో గెలిచిన విద్యార్థికి దిల్సుఖ్నగర్ బ్రాంచ్లో జోనల్ మేనేజర్ టి. శ్రీనివాస్ రెడ్డి సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎర్లీ కాంటెస్ట్ ద్వారా ఆరు లక్షల రూపాయలను ఐదుగురు విద్యార్థులకు, ప్రతినెల లక్కీ డ్రా ద్వారా మొదటి బహుమతిగా హెచ్ పీ క్రోమ్ బుక్‌నీ, రెండవ బహుమతిగా ట్రాలీ బ్యాగ్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. మే నెల మొదటి బహుమతి ని వేముల అరవింద్ గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ సంస్థ ద్వారా కస్టమర్లకు ఫారన్ ఎక్స్ఛేంజ్, ట్రావెల్స్ అండ్ టూర్స్, గోల్ లోన్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కె శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ చింతల నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగడి రాయిచూరు గ్రామంలో బిఎస్పి గ్రామకమిటీ ఎన్నిక

కోడంగల్ ఆగష్టు 28 మనం న్యూస్ : ఇంటింటికి బిఎస్పి- గడప గడపకు ఆర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు సాయంత్రం కోడంగల్ మండలంలోని అంగడి రాయిచూరు గ్రామంలో బిఎస్పి మండల అధ్యక్షుడు బుర్రశ్రీరాం ఆధ్వర్యంలో నూతన గ్రామకమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బి.లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గా అబ్రహం, ప్రధాన కార్యదర్శి గా ఎం.అనిల్, కార్యదర్శులు పకీరప్ప, పసుల శ్రీనివాస్, మోహన్,బాలకృష్ణ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జీ నర్మదకిష్టప్ప మాట్లాడుతూ, ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిఎస్పి,మరియు ఆర్ ఎస్పీ లను పరిచయం చేస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోడంగల్ మరియు తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పి జెండా ఎగురవేస్తామని, అధికసంఖ్యలో



జనాభా గల బడుగుబలహీన వర్గాల ప్రజల చేతికి రాజ్యాధికారం అందస్తామని ధీమా వ్యక్తంచేశారు.

## హసీనా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడిసిన్ వితరణ



ఎల్బీనగర్ ఆగస్టు 28(మనం న్యూస్) : హసీనా వెల్ఫేర్ ట్రస్టు కార్యాలయం లో దీర్ఘకాలిక వ్యాధి తో బాధపడుతున్న మహిళ మమతా గైక్వాడ్‌కు నెల రోజుకు సరిపోయే మందులను హసీనా వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ సాజిదా, అయేషు ఖాదర్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హసీనా వెల్ఫేర్ ట్రస్ట్ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుందని తెలిపారు. పేద విద్యార్థులకు స్కూల్ ఫీజు సాయం, అనాధ పెళ్లిళ్లు, పేదవారికి రేషన్ ,బట్టలు, కరోనా కాలంలో ఎన్నో సేవా కార్యక్రమంలు నిర్వహించినట్లు తెలిపారు. హసీనా వెల్ఫేర్ ట్రస్ట్ గురించి ఆన్లైన్లో వెతికి ఆ మహిళ మమ్మల్ని సంప్రదించినట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మందికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## రుణమాఫీ జాబితాను గ్రామాల వారిగా ప్రకటించాలి

- బ్యాంకు మేనేజర్‌తో ప్రజాసంఘాల నాయకులు

కోడంగల్ ఆగష్టు 28 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రుణమాఫీ జాబితాను గ్రామాల వారీగా ప్రకటించాలని బొంరాస్ పేట్ మండలంలోని ఎస్ బిఐ బ్యాంకు మేనేజర్‌తో సోమవారం ప్రజాసంఘాల నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. రుణమాఫీ అయిన వారికి వెంటనే మళ్ళీ పంటరుణాలు ఇవ్వాలని కోరారు. హోల్‌లో పెట్టిన రైతుల ఖాతాలను, హోల్ నుంచి తొలగించాలని, లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, కెవిపిఎస్ నాయకులు లక్ష్మయ్య, చెన్నయ్య రత్నం తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన మహిళా నాయకురాలు అనుభాయి



కోడంగల్ ఆగష్టు 28 మనం న్యూస్ : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి బిఆర్ ఎస్ టిక్కెట్ కేటాయించడంతో నియోజకవర్గ బిఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనూభాయి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి శాలువా పూలదండతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తంచే శారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 27కు అవగాహన సదస్సు



సూర్యాపేట టౌన్ ఆగష్టు 28 మనం న్యూస్ ః ప్రావిడెంట్ ఫండ్(పిఎఫ్) పై ప్రతి నెల 27 తేదిన జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సును నిర్వహించబడుతుందని ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో నిధీ ఆప్కే నికల్-2.0 కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనవరి 2023 నుండి ఈ సదస్సును ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ అవగాహన కార్యక్రమం భారత దేశ వ్యాప్తంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిష్య నిధీ(పిఎఫ్) కి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు కార్యా లయాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఆన్‌లైన్‌లో వచ్చే సమస్యల నివృత్తి గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ఏ నాగు నాయక్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ధనుంజయ్, నోడల్ ఆఫీసర్ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నా భూమిని నాకు ఇప్పించండి

సూర్యాపేట టౌన్ 28 మనం న్యూస్ః పట్టణంలోని గాంధీనగర్‌లో తమకు ఉన్న భూమిని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అక్రమంగా ఆక్రమించాడని వెంటనే తమకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరుతూ సోమవారం బాధితుడు ఉగ్గం బుచ్చిరాములు అన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2020 సంవత్సరంలో తనపై, తనకుటుంబ సభ్యులపై జానయ్య యాదవ్ తన అనుచరులతో కలిసి దాడి చేశారని, భయభ్రాంతులకు గురైన తాము గ్రామంలోని కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి సహాయంతో ఈ ప్రాంతం నుండి వెళ్లిపోయామని, గత వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలను తెలుసుకుని తన స్వంత నివాసానికిరావడం జరిగిందని పేర్కొన్నారు. తమకు చెందిన భూమిని వట్టె జానయ్య యాదవ్ ఆక్రమించి, అక్కడ వెంచర్లు, బస్టాండ్‌ను ఏర్పాటు చేశాడని తెలిపారు. ఇప్పటికైన పోలీసులు, సంబంధిత అధికారులు తమ భూమిని తనకు ఇప్పించాలని కోరారు.

## అక్షరాస్యతపై అవగాహన



పెన్‌పహాడ్ ఆగస్టు 28 మనం న్యూస్ః ప్రతి ఖాత దారుడు పిఎంజెజెబివై, బిఎంబి ఎస్‌బివై, ఎపివై ఇన్స్‌రెన్స్ చేయించుకుని ఆర్థిక రక్షణ పొందాలని ఎపిజివిబి మేనేజర్ వెంకటే శ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంక్ సౌజనంతో ఖాతదారులకు ఎటిఎం వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బ్యాంక్ ఖాతదారులు తప్పని సరిగా ఇన్స్‌రెన్స్ చేయించుకోవాలని వాటి మూలంగా కుటుంబానికి భరోసా ఉంటుందని, గ్రామంలో ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతను తీసుకుని లావాదేవిలు జరుపుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జగదీష్ కూమార్, రమ్య, ప్రశాంత్, సాలయ్య, సాయన్న, ఖాతదారులు ప్రవీణ్ తదితరులు పాల్గోనారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

సూర్యాపేట ఆగస్టు 28 మనం ప్రతినిధిః ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల దరఖాస్తులను అర్హత మేర పరిశీలించి వెంటనే పరిష్కరించేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భూసమస్యలపై వస్తున్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కొత్త మాడ్యూల్స్ ను ప్రవేశపెట్టిందని, వీటి ద్వారా భూ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఎమ్మార్వోలు భూ సమస్యలపై ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయాల్లో పని చేస్తున్న స్వీపర్లకు జీతం ఇవ్వక పోవడంపై మండి పడ్డారు. అంతకు ముందు కలెక్టరేట్ బయట నడవలేకుండా ఉన్నటువంట వికలాంగుల వద్దనుండి ముందుగా కల్టెర్ స్వయంగా ధరఖాస్తులను స్వీకరించారు. ఎమ్మార్వోలు ఇరిగేషన్ ల్యాండ్ నివేధికను సాయంత్రం వరకు అందజేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ధరఖాస్తులు



48 అందాయాని, ఇందులో రెవెన్యూ పరిధి 35, మిగిలిన 13 వివిధ శాఖలనుండి వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, ప్రియాంక, అధికారులు డిఆర్‌డిఓ కిరణ్, జడ్పీ



సీఈఓ సురేష్, డిపిఓ యాదయ్య, డిఎఎఫ్ఓ సతీష్‌కూమార్, డిటిడిఓ శంకర్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిడ బ్ల్యు జ్యోతి పద్మా, డిఈఓ ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ నక్షత్ర యుక్త ప్రతి మాస 'శాంతికల్యాణము'



కోదాడ,ఆగష్టు 28మనం న్యూస్: బండపాలెములో సువిశా లమైన బండమీద శాశ్వతముగా స్వయంభువు గాను, స్వయం వ్యక్తం గాను వెలసియుండి ఎన్నో మహి మలను జూపుచున్న శ్రీదేవ ల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈ శోభకృత్ నామ సంవ త్సర నిజ(మైన) శ్రావణ మాస శుద్ధ త్రయో దశి, మంగళ వారము ఉద యం 9 గంటలకు శ్రవణ నక్షత్ర యుక్త ప్రతి మాస శాంతిక ల్యాణ ము జరుపనున్నట్లు అర్చకులు, చైర్మన్ ముడుంబై వేణుగోపాలా చార్యులు తెలిపారు. గ్రహదోషాలు,గృహ దోషాలు, నరపీడ, నర ఘోష, నర దృష్టి నివారణములకు ,మానసిక ప్రశాంత తకు, ఆరోగ్య సకల సౌభాగ్యములకు అత్యంత శక్తిమంత మైనది, సత్వర ప్రయోజన దాయిని అయిన శ్రీ సుదర్శన నారసిం హ మహా యాగము ఈ నెల 31 గురువారము శ్రావణ శుద్ధపౌర్ణ మి,గురు వారమునాడు ఉదయం 9గంటలకు చేయనున్నట్లు తెలిపా రు. వివరాలకు 95530 93569, నెంబర్‌కు, సహాయార్చకులు ము డుంబై లక్ష్మణాచార్యులు 9948174127నెంబర్‌కు సంప్రదిం చాలని కోరారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



భువనగిరి, ఆగస్టు 28 (మనం న్యూస్): భువనగిరి పట్టణం లోని ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో సోమవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. 17వ వార్డుకు చెందిన పేద కుటుంబాల లబ్ధిదారులు ఉడుత రజిని, గంటెపాక విజయలక్ష్మి, నూనె ముంతల వీణ, తుమ్మేటి మమత, కొండమడుగు శ్రావణి, పిట్టల రాజేశ్వరి, బంగారు సౌమ్య, కర్ల కంటి అనుష, బండ పల్లవిలకు భువనగిరి శాసనసభ్యులు, ప్రజల సేవకులు పైళ్ల శేఖర్ రెడ్డి మరియు 17వ వార్డు సేవకురాలు కౌన్సి లర్ చెన్న స్వాతి మహేష్ ల చేతుల మీదుగా కళ్యాణ్ లక్ష్మి చెక్కు లు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే సొంత నిధులతో పెళ్లి కానుకగా లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి, ఆగస్టు 28 (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్ర మంలో ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మంది రంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 25, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ శాఖ, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి, పొల్యూషన్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ నాకే వస్తుంది

- హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారు
- పార్టీ టికెట్ రాకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా
- ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు

హుజూర్‌నగర్,ఆగస్టు28,మనంన్యూస్ః ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12అసెంబ్లీ స్థానాలలో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ నుండి తనకు టికెట్ వస్తుందని ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు తెలిపారు. పట్టణంలోని ఓజో ఫౌండేషన్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం యాత వాకిళ్ళ గ్రామానికి చెందిన వాడిగా స్థానికుడినైన తనకు నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహణ ఉందని ఇప్పటికి మారుమూల ప్రాంతా లలో ఎక్కడి సమస్యలక్కడే ఉన్నాయని ప్రజా సమస్యలు తెలుసుకుని నేను పుట్టిన ఈ ప్రాంతానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఓజో ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు, నిరుద్యోగులకు, గుడికి, బడికి అవసరమైన సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆపదలో అవసరంలో ఉన్నవారు రఘు అన్నను అడిగితే తక్షణమే సహ యం చేస్తాడు అన్న పేరు తెచ్చుకున్నారన్నారు. మతాలకు, ప్రాంతాలకు,



వివిధ రాజకీయా పార్టీలకు అతీతంగా ఎవరు ఏ సహయం అడిగిన చేస్తా నన్నారు. అధికార ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాతో టచ్‌లో ఉన్నారని ప్రజల ఆశీర్వాదం ఉందని కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నానని టికెట్ తనకే వస్తుందన్న నమ్మకం ఉందని రాని యడల స్వతంత్ర అభ్యర్థిగానైన పోటి చేస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న, శివారెడ్డి, రాచకొండ సైదులు, బొమ్మకంటి సైదులు, శివశంకర్, రసూల్, ఆవులపాటి శ్రీను, ఓజో టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ, సీనియర్ అసిస్టెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి



సూర్యాపేట ఆగస్టు 28 మనం ప్రతినిధిః హుజూర్‌నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శాంతకుమారి మండల పరిషత్ తీర్మానం, ఆమోదం లేకుండానే తనకు ఇష్టం వచ్చినవారికి అభివృద్ధి పనులు చేసేం దుకు సహకరిస్తుందని, దీనికి వారి వద్ద నుండి పర్సంటేజ్‌లు తీసుకుని పనులను అప్పజెబుతున్నారని హుజూర్‌నగర్ ఎంపిపి గూడేపు శ్రీనివాస్ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా అధనపు కలెక్టర్ ప్రియాంకకు పిర్యాధును అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ....... మండల పరిషత్ అధ్యక్షుడు అయిన తనను లెక్క చేయకుండా తన ఇష్టరీతిన వ్యవహరిస్తు తన తప్పులను ఎత్తి చూపుతే నాపైనే జిల్లా అధికారులకు పిర్యాధు చేస్తుందని అన్నారు. అలాగే జరిగిన అభివృధి పనులపై సీనియర్ అసిస్టెంట్‌ను వివరాలు అడుగగా ఎంపిడిఓ నీకు ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని చెప్పాడని, సిబ్బంది తనతో అన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అభివృద్ధి పనుల తీర్మానాలకు సంబంధించిన జిరాక్స్ కాపీలను ఇవ్వాలని అడుగగా కనీసం అవికూడా ఇచ్చేదిలేదని ఎంపిపిని అయిన తనను అవమానించారని పేర్కొన్నారు. గత కొంత కాలంగా ఎంపిడిఓ సీనియర్ అసిస్టెంట్‌లు కలిసి ప్రజా ప్రతినిధిపైనే, నేను తీర్మాన పుస్తకం దొంగతనం చేశానని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టి నా పరువు మర్యాధాలకు భంగం కలిగించారని ఈ విషయమై జడ్పీ సీఈఓ సురేష్‌కు సైతం పిర్యాధు చేశానని తెలిపారు. ప్రభుత్వ కార్యక్ర మాలు జరిగితే ప్రోటో కాల్ ప్రకారం తనకు ఆహ్వానం తెలపడం లేదని, తనను అవమాన పరుస్తు వస్తున్న వీరిద్దరిపై తక్షణమే కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముమ్మాటికి తుంగతుర్తి నియోజకవర్గంలో గెలిచేది కిశోర్ అన్నే



తుంగతుర్తి, ఆగస్టు 28 (మనం న్యూస్)ః తుంగతుర్తి నియోజక వర్గంలో రానున్న ఎన్నికల్లో ముమ్మాటికి గెలిచేది ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీత య్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కిశోర్ ఎమ్మెల్యే అయిన తర్వాత తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఈనియోజకవర్గంలో రోడ్లు, గ్రామాలు అభి వృద్ధి ఏవిధంగా ఉందో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతి పక్షాలు ఎమ్మెల్యే కిశోర్‌పై చేస్తున్న ఆసత్య ప్రచారాలను మానుకొని అభి వృద్ధిలో మమేకం కావాలన్నారు. ఆసత్య ప్రచారాలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, మండల రైతుబంధు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్, నాయకులు తునికి సాయిలు, దుర్గయ్య, ఎల్లబోయిన బిక్షం, గోపగాని శ్రీనివాస్, తడకమళ్ల రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని పెంచి పోషిస్తున్న మంత్రి : సంకినేని

సూర్యాపేట టౌన్ ఆగస్టు 28 మనం న్యూస్ః జిల్లాలో మంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి అవినీతి అక్రమాలను పెంచిపోషిస్తున్నాడని బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావ్ ఆరోపించారు. సోమవారం ఆయ న నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సూర్యాపేట పట్టణ పరిధిలో సూమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అప్పటి కలెక్టర్ సురేందర్ మోహన్ తెలిపారని అన్నారు. నల్ల చెరువు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని నిర్మిస్తున్నట్లు అప్పటి కలెక్టర్ సురేందర్ మోహన్ తెలిపారని పేర్కొనారు. ప్రభుత్వ భూమిలో జిల్ల కలెక్టరేట్‌ను నిర్మాణం చేపట్టకుండా ఆయన అనుచరులు, రాజకీయ నాయకులకు సంబంధించిన భూము లకు ధరలు రావడం కోసం జిల్లా కలెక్టరేట్ భవన సముదాయన్ని కుడకు డకు మార్చరాని ఆయన ఆరోపించారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లాకు మరో నయిమ్‌లాగా మారాడని, ప్రభుత్వ భుములు ఎక్కడున్న



ఆయన అనుచరులతో కబ్జా చేయిస్తున్నాడని, రాష్ట్రంలో మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులంలోకి వస్తే ప్రజల ధన, మాన, ప్రాణలకు రక్షణలేకుండా పోతుందని, రానున్న ఎన్నికల్లో మంత్రి చేసిన అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓడిస్తామన్నారు.

## తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు అండగా ఉండాలి : ఎస్పీ

సూర్యాపేట ఆగస్టు 28 మనం ప్రతినిధిః పోలీస్ గ్రీవెన్స్‌డే అందిన పిర్యాధులను అర్హత మేర సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే సంద ర్భంగా బాధితుల నుండి పిర్యాధులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాటా డుతూ..... పిర్యాధులపై తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు అండగా ఉండా లని, భరోసా కల్పించాలని ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 9 ఆర్జీలు అందినట్లు పేర్కొన్నారు.



## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్,ఆగస్టు28,మనంన్యూస్ః పట్టణంలోని అమ్మ ఆసుపత్రిలో పేషేంట్‌కు బి పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా సోమ వారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశం కర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ ఏపూరి గణేష్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి బి పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు గణేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమా నామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నా రు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తం దానం చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



హుజూర్‌నగర్,ఆగస్టు28,మనంన్యూస్ః నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహయనిధి వరంలా మారిం దని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ గుండా ఫణికుమారిరాంరెడ్డి అన్నారు. పట్టణంలోని10వ వార్డుకు చెందిన కుర్రి నవీన్‌కు మంజూరైన రూ. 24వేలు, కుర్రి నాగ య్యకు మంజూరైన రూ. 30వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను సోమ వారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి వార్డులో లబ్దిదారుల ఇంటి వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహయనిధి ద్వారా బాధిత కుటుం బాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు పులిచింతల వెంకట్‌రెడ్డి, జడ అంజి, నాగరాజు, పేరం నర్సింహ, జడ సైదులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## సూర్యదేవాలయంలో ప్రత్యేక పూజలు



జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 28 (మనం న్యూస్)ః సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయం కమిటీ సభ్యులు తిమ్మాపురంలోని శ్రీసూ ర్య దేవాలయాన్ని సందర్శించి స్వామి సన్నిదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీసంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాష్‌రావు, బెలిదే అశోక్, అన్నదాన నిర్వాహకులు కొత్త మల్లికార్జున్, కమిటీ సభ్యులు బోనగిరి విజయకుమార్, గొపారపు రాజు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ దాత.. మాజీ జడ్పిటిసి తండూ సైదులు గౌడ్



మాద్గులపల్లి, ఆగస్టు 28 (మనం న్యూస్) ః మండలంలోని గజలాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి తండూ సైదులు గౌడ్ తన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని కోరగా వెంటనే అంగీకరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆయన మన రాజ్యాంగ నిర్మాత ఇంత పెద్ద మహ నీ యుడు విగ్రహం దాతగా తన దగ్గరికి రావడం నాకు కూడా చా లా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తండు సైదులుకు గ్రా మ ప్రజలు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మా జీ సర్పంచ్ బారి కొండయ్య, ఉగ్గిడి సత్యనారాయణ, ఉగ్గిడి శంక ర్, జక్క నాగయ్య,జక్క నాగరాజు, గడగోటి రాంబాబు,ఉరిబెండి లిం గ య్య, దూదిమెట్ల నాగరాజు, గడగోటి మహేష్, పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఒకరి రిమాండ్

- ఎస్ఐ డి.విజయ్ కుమార్



వేములపల్లి, ఆగస్టు 28( మనం న్యూస్): దొంగతనం కేసులో ఒక వ్యక్తిని రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ డి. విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివ రాల ప్రకారం మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన గొట్టిపర్తి ఎల్లమ్మ తన ఇంటిలోని బీరువాలో ఒక జత కాళ్ల పట్టీలు, నాలుగు కాళ్ల మెట్టెలు, లక్ష్మీదేవి బొమ్మ ఉన్న చిన్న బంగారు బిల్లాతో పాటు మరికొంత డబ్బును దాచి పెట్టింది. ఈ బీరువా లోని వస్తువులను, డబ్బును అదే గ్రామానికి చెందిన గొట్టిపర్తి నరసయ్య అపహరిం చినట్లు ఈనెల 25న ఎల్లమ్మ ఫిర్యాదు చేశారన్నారు.కాగా ఫిర్యాదు నమోదు చేసిన పోలీసులు సోమవారం ఉదయం 8 గంటలకు నిందితుడ్ని శెట్టిపాలెంక్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని అతడి నుంచి అపహరించిన వస్తువులను తిరిగి స్వాధీనపరచుకుని రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# జిల్లా యాదవులకు రాజకీయ పార్టీలలో సముచితస్థానం దక్కేనా...?



గోదావరిఖని, ఆగష్టు 28, (మనం న్యూస్): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధిక ఓట్లు కలిగిన బలమైన సామాజిక వర్గంగా ఉన్న యాదవ్ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతున్నదని కుల పెద్దలు భావిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్,పెద్దపెల్లి, రామగుండం, కరీంనగర్ నియోజకవర్గంలో గెలుపోటములు శాసించే స్థాయిలో ఉన్న యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు మొండి చెయ్యి చూపుతున్నాయి. రాజకీయ పార్టీలు యాదవులను కేవలం ఓటర్ లుగా, ద్వితీయ శ్రేణి నాయకులుగా మాత్రమే చూస్తున్నారని యాదవ సంఘం పెద్దలు భావిస్తున్నారు. ఇటీవల కాలంలో రామగుండం నియోజకవర్గంలో పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ బిఆర్ఎస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసినప్పటికీ సిట్టింగ్ లకే కేసీఆర్ సీట్లు కేటాయించడంతో ఆయన బంగపడ్డారు. ఇక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నుండి ఇటీవల పెద్దపల్లి నుండి గంట రాములు యాదవ్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. బిసి నినాద నేపథ్యంలో ఇతను గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నాడు. 60 వేల ఓట్లు గల పెద్దపల్లి నియోజకవర్గంలో గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కావున గంట రాములు యాదవ్ కు టికెట్ కేటాయించాలని యాదవ్ పెద్దలు కాంగ్రెస్ పార్టీని విజ్ఞాపన చేస్తున్నారు. కాగాబిజెపి రాష్ట్ర కార్యవర్గ స భ్యులు శిలారపు పర్వతాలు పెద్దపెల్లి నియోజకవర్గం నుండి బిజెపి టికెట్ ఆశిస్తున్నారు.అలాగే రామగుండం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుం డి ఎంచర్ల మహేష్ యాదవ్ కూడా టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నా రు. 40 వేల ఓట్లు కలిగిన బలమైన సామాజిక వర్గంగా ఉన్న రామగుం డం నియోజకవర్గంలో విద్యావంతుడు, వివాద రహితుడుగా ఉన్న మహే ష్ యాదవ్ కు టికెట్ కేటాయిస్తే గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నా యి. ఏది ఏమైనాపటికి జాతీయ పార్టీలు యాదవులను ఓటు బ్యాం కుగా, ద్వితీయ శ్రేణి నాయకులుగా మాత్రమే చూస్తున్నాయని యాదవ్ కుల పెద్దలు మదన పడుతున్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు స మచిత స్థానం దక్కకపోతే అ న్ని రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్తామని కుల పెద్దలు హెచ్చరిస్తున్నారు.

# యువనేత కౌశిక్‌రెడ్డికి ప్రజల అండ

- హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న కౌశిక్
- ఇంటింటికి కౌశిక్అన్న పేరుతో ప్రజల మనస్సును గెలుచుకున్న కౌశిక్‌రెడ్డి
- హుజురాబాద్‌లో కౌశిక్ గెలుపు తథ్యం

వీణవంక, ఆగష్టు 28, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్‌లో యువనేతకౌశిక్‌రెడ్డి గెలుపు ఖాయమని, ఆయన చేస్తున్న ప్రజాసేవే ఆయనను గెలిపించితీరుతుందని బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు,అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కౌశిక్‌రెడ్డికి అన్నీ వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. 2021 డిసెంబర్ 2న శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనప్పటి నుండి తను కొత్త ఉత్సాహంతో ప్రజలతో మమైకమై ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత మార్చి 4న ప్రభుత్వ విప్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్ కౌశిక్‌రెడ్డికి మరో పదవి ఇచ్చి తనపై మరింత బాధ్యతలు పెట్టారు. సరైన నాయకుడు,ఘనుడు అయిన కౌశిక్‌రెడ్డికి సీఎం కేసీఆర్ గత ఏప్రిల్ 19న హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా పదవి కట్టబెట్టారు. దీంతో కౌశిక్‌రెడ్డిపై మరింత బాధ్యతలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటింటికి కౌశిక్ అన్న పేరుతో కౌశిక్‌రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలుకరించి చెక్కులను అందజేసిన మనస్సున నాయకుడు కౌశిక్. నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రానికి చెందిన కౌశిక్‌రెడ్డి తన సొంత గ్రామమైన వీణవంకను కోట్లాది రూపాయల నిధులు తెచ్చి రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం కోసం ఇటీవల శంకుస్థాపన చేశారు. పలు గ్రామాలలోప్రధాన కూడళ్ల వద్ద కాలక్షేపం కోసం కూర్చున్న వృద్ధుల వద్దకు కౌశిక్‌రెడ్డి వెళ్లి అవ్వ..తాత మీకు పెన్షన్ వస్తుందా అని అడిగి తెలుసుకోవడంతో వారు ఆనందం వ్యక్తం చేసి సల్లంగాఉండు బిడ్డ అని వారు అనడంతో కౌశిక్‌రెడ్డి మనస్సు పులకరించింది. కౌశిక్ అడ్డ హుజురాబాద్ గడ్డ అనడంలో అతిశయోక్తిలేదు.



హుజురాబాద్ నియోజకవర్గం అంటేనే ఇప్పుడు కౌశిక్‌రెడ్డి...కౌశిక్‌రెడ్డి అంటేనే హుజురాబాద్ అని మారుమ్రోగుతుంది. కౌశిక్‌రెడ్డిని ఎన్నికల బరిలో దింపాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం వల్ల హుజురాబాద్ లో బిఆర్ఎస్‌పార్టీ గెలుపు ఖాయమని సామాన్య ప్రజలతో పాటు మేధావులు చర్చించుకుంటున్నారు.

**ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి**

**: గ్రామం ఘన్ముక్ల**

వీణవంక మండల కేంద్రానికి చెందిన కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ,ప్రభుత్వవిప్, నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిని సమస్యలను పరిష్కరిస్తూ నాయకుడిగా మంచి పేరుతెచుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. బిజేపి, కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇచ్చే నాయకుడు కౌశిక్‌రెడ్డి అని తెలుసుకున్న పార్టీ అధిష్టానం ఆయనకు టికెట్ ఇచ్చిందని, ఆయన చేసే ప్రజాసేవే ఆయనను అత్యంత మెజార్టీతో గెలుపిస్తుంది.హుజురాబాద్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం.



# రామగుండం ప్రగతిలో దూసుకుపోతుంది

- అభివృద్ధి కోసం నిరంతరం కృషి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఆగష్టు 28, (మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గం ప్రగతిలో దూసుకుపోతుందని నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం, ప్రజాసేవ ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 36, 44, 45 డివిజన్ పరిధిలో 25 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ , సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ల సహకారంతో రామగుండం నియోజకవర్గంలో అన్ని రంగాలు అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా సుమారుగా 300 కోట్ల రూపాయలకు పైగా నిధులతో రామగుండంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఎమ్మెల్యే తెలిపారు. నగరంలోని ప్రధాన చౌరస్తాలను సుందరీకరణంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.రామగుండంలో 60 ఏళ్ల కాలంలో కాంగ్రెస్ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. గత ప్రజా ప్రతినిధులు అరకొర నిధులతో తూతూ మంత్రంగా కార్యక్రమాలు చేపట్టారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రామగుండంలో మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్ కార్యాలయం, కోర్టు భవన సదుపాయంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. గతంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు పరిశీలించాలని అన్నారు. ప్రజాసేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి, సీఎం కేసీఆర్ ని హ్యాట్రిక్ సీఎం గా గెలిపించాలని ఆయన కోరారు. రామగుండం ప్రజా సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, బాల రాజ్ కుమార్, నాయకులు రాకం వేణు, జేవి రాజు, నీరటి శ్రీనివాస్, ఐ సత్యం, అక్షర మల్లేష్, బెండే నాగభూషణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



చేర్యాల, ఆగష్టు 28, మనం న్యూస్: ప్రమాదాలను నివారించడానికి డ్రైవింగ్ లైసెన్స్ ఉపయోగపడుతుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలోని వీరభద్ర ఫంక్ష న్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేర్యాల, మద్దూ, కొమురవెల్లి, దూల్మిట్ట మం డలాల యువతీ యువకులకు ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడ పవద్దని, రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా చాలామంది ప్రమా దాలకు గురవుతున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వా రు డబ్బులు లేక లైసెన్స్ తీసుకోవడానికి ముందుకు రావడం లేదని, వా రి బాధను గుర్తించి మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు ఉచిత లైసెన్స్ ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 15 వేల దర ఖాస్తులు వచ్చాయని, వాటిలో ఐదు వేల వరకు లెర్నింగ్ లైసెన్స్‌లు పంపి ణీ చేయడం జరిగిందన్నారు. తనపై భూకబ్జాలు చేస్తున్నారని విమర్శలు చేసినట్లు కాగితాలతో ముందుకు రావాలన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి భూకబ్జాల రాయుడని, ఆయన కుటుంబ సభ్యులనే మోసం చేశారన్నారు. ఇక్కడ నాయకులకు డబ్బు ఆశ చూపించే ప్రయత్నం చేస్తున్నాడ ని, అన్నా అని వస్తే రెండుసార్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన సొంత ఖర్చుల తో భోజనాలు పెట్టించి గెలిపించానన్నారు. ఇలాంటి వ్యక్తికి ఎవరు నమ్మ రన్నారు. అదేవిధంగా అతికొద్ది రోజుల్లో నిరుద్యోగుల కోసం జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉ ల్లంపల్లి కరుణాకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, ఏఎంసి ఛైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ ఛైర్మన్ పూర్మ వెంకట్‌రెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులు గీస బిక్షపతి, మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్, దూల్మిట్ట మండల అధ్యక్షులు మంద యాదగిరి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, వీరన్న పేట సర్పంచ్ కొండపాక బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, నా యకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

- రేవంత్ రెడ్డిని కలిసిన దుర్గం భాస్కర్



మందమర్రి, ఆగస్టు 28, (మనం న్యూస్)చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారంహైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి పుష్ప గుచాన్ని అందజేశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కష్ట పడి పనిచేస్తున్నారు అని చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని రేవంత్ రెడ్డికి వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పరంగా పిసిసి నుండి కార్యకర్తలకు, నాయకులకు అన్నివిధాల అండగా ఉంటామని అన్నారు. పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని కలుపుకుని పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అవగాహన కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇస్తున్న హామీలను రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టి డిక్లరేషన్ లపై ప్రజలతో చర్చించాలని, ప్రజా కోర్టులు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వాన్ని ఎండగట్టా లని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలను, అన్ని విధాల ఆదుకునేందుకు పార్టీ సిద్దంగా ఉందని, కెసిఆర్ దొర గడీల అవినీతి పాలనను బద లు కొట్టి సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం, ప్రజాస్వామ్య తెలంగాణ కోసం, ఆత్మగౌరవ తెలంగాణ కోసం తుది దశ తెలంగాణ పోరాటానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని భారీ మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు, నాయకులు కలిసి పని చేయాలని సూచించారు.

## దివ్యాంగులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి గంగుల కమలాకర్
- వికలాంగులకు సెల్ ఫోన్ల పంపిణీ



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 28 (మనం న్యూస్): ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ది వ్యాంగులు టీఎస్‌ఓబి ఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల న్నారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ టి ఎస్ ఓబిఎంఎస్ ద్వారా జిల్లాలో 51 శాతం కంటే ఎక్కువ చెవిటి ఉన్న ఐదుగురికి సెల్ ఫోన్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. ఇందు లో ఇంటర్, డిస్టెన్స్ చదివే 16 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని, డిగ్రీ ఆ పైన చదువుతున్న18 నుండి 25 సంవత్సరాల వయస్సు వారు, 16 నుండి 50 సంవత్సరాల పై బడి ఎస్సెస్సీ చదివిన వారిని అర్హులుగా గుర్తించడం జరుగు తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. గోపి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, జిల్లా సం క్షేమ అధికారి సరస్వతి, ఇతర అధికారులు, ప్రజాప్రతిని .ధులు పాల్గొన్నారు.

## రక్షా బంధన్ కార్యక్రమానికి అన్నయ్యగా మక్కాన్ సింగ్

గోదావరిఖని, ఆగష్టు 28, (మనం న్యూస్): గోదావరిఖనిలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో రాఖీ పండగ పర్వదినాన్ని పురస్కరించు కుని సోమవారం రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్నయ్యగా డీసీసీ అధ్యక్షులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరైనారు. కళాశాల విద్యా ర్థినులు ఆయనకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ నాయకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ ఖేల్ కి మస్తీ



కొత్తపల్లి, ఆగస్ట్ 28, (మనం న్యూస్): క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని ఉల్లాసాన్ని కల్పిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డ్రా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వెదిరలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ ఇంటర్నేషనల్ స్కూల్లో వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన అల్ఫోర్స్ ఖేల్కి మస్త్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు కల్గుతాయని మరియు పోటీ తత్వాన్ని రెట్టింపు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు బాధ్యతయుతంగా వారి పిల్లలకు ఇష్టమైన క్రీడా రంగంలో నిపుణులచే శిక్షణ ఇప్పిస్తు వారికి తగిన ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఖో-ఖో, కబడ్డి, త్రోబాల్, వాలీబాల్, ఫుట్బాల్, నెట్బాల్, మ్యూజికల్ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమ్ముల నరేష్



వెల్గటూర్, ఆగస్టు 28, (మనం న్యూస్): యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ఆదేశానుసారం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన అమ్ముల నరేష్ యాదవ్ ను నియమిస్తూ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేశం యాదవ్ నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలుక భగవాన్ యాదవ్ కి, జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ కి ,రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ కి, వెల్గటూర్ ఉమ్మడి మండల అధ్యక్షులు ఆల్లె వెంకటేష్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాదవులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయం గా ఎదగడానికి కృషి చేస్తామని అన్నారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన పల్లె స్వరూప



శంకరపట్నం, ఆగస్టు 28, (మనం న్యూస్): శంకరపట్నం నూతన తహసిల్దార్ జోగినపల్లి అనుపమ ను ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ గొప్ప కీర్తి చాటుతున్నారని అలాగే శంకరపట్నం మండలంలో తాసిల్దారుగా విధులను సక్రమంగా నిర్వహించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేశవపట్నం మహిళా సాధికారిక సభ్యులు భవాని, విజయ, శ్రీలత, స్రవంతి, అనిత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- గ్రామ గ్రామాన సమన్వయ కమిటీలు
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్



కోహెడ, ఆగస్టు 28, (మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్ అ త్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అ.ధ్యక్షుడు ఆవుల మహేందర్ అన్నారు. మండలంలోని కాచాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ ఇంచార్జ్ కొ క్కుల సురేశ్ ఆధ్వర్యంలో గ్రామ సమన్వయ కమిటీ వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాచాపూర్ చిరకాల వాం ఛ అయిన కాచాపూర్ గ్రామ బ్రిడ్జిని అడగగానే మంజూరీ చేసా రన్నారు. అంతే కాకుండా గ్రామంలో అన్ని వీధుల్లో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌కు భారీ మెజార్టీ వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగస ముద్రాల గ్రామ సర్పంచ్ తైదల రవీందర్, కాచాపూర్ గ్రామ సర్పంచ్ ఎనగందుల తిరుపతి, కాచాపూర్ ఎంపీటీసీ సుజాత, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ సారయ్య, మాజీ సర్పంచ్ గొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల చిన్న మహేందర్, వార్డు మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు, తదితరులున్నారు.

# సమస్యలు వింటూ..దరఖాస్తులు స్వీకరించి

- పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ కె.శశాంక



మహబూబాబాద్, ఆగష్టు. 28, (మనం ప్రతినిధి): జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కేశశాంక ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 59 వలన పేద ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని దాన్ని పునః పరిశీలించి పేదలకు ఉచితంగా రెగ్యులరైజేషన్, హక్కు పత్రాలు ఇవ్వాలని ఇట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, మానసికంగా ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తును సమర్పించారు.కేసముద్రం మండలం అన్నారం గ్రామానికి చెందిన డొంకని సుగుణమ్మ వృద్ధాప్య పింఛన్ కొరకు దరఖాస్తు సమర్పించారు.కురవి మండలం తట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోరెడ్డి రాంరెడ్డి సర్వే నెంబరు 01లో గల13 గుంటల భూమిని తెలంగాణ క్రీడా ప్రాంగణమునకు దానంగా ఇచ్చానని అట్టి భూమిలో కొందరు వ్యక్తులు అభ్యంతరం తెలుపుతూ క్రీడా ప్రాంగణం పని జరగనివ్వకుండా అడ్డు తగులుతున్నారని వెంటనే పరిశీలించి క్రీడా ప్రాంగణం పని జరిగేటట్లు అనుమతి ఇవ్వగలరని కోరారు.సోమవారంనాడు నిర్వహించిన ప్రజావాణిలో 110 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో సత్తా చాటిన చిర్రా సతీష్



దంతాలపల్లి, ఆగష్టు 28, (మనం న్యూస్) : దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామ వాసి వ్యక్తిత్వ వికాస శిక్షకుడు యువ కవి రచయిత చిర్రా సతీష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పి.శ్రీలక్ష్మి, ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మెన్శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ శ్రీ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి కృష్ణా జిల్లా ఏలూరులోనీ వై.ఎం.హెచ్. ఎహాల్ నందు సోమవారం ఉదయం శ్రీశ్రీ కళా వేదిక ఏలూరు జిల్లా విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం పండుగ హేలాపురి కవితా సంబరాలు 123వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కవి సమ్మేళనంలో 'రైతన్న కథ' అనే కవిత ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజ పురం గ్రామానికి చెందిన చిర్రా సతీష్‌ను సన్మానించారు. ఈ అవార్డు రావడం పట్ల యువ కవి రచయిత శ్రీ చిర్ర సతీష్ సంతోషం వ్యక్తం చేస్తూ మరింత బాధ్యతను పెంచిందన్నారు. తనను ఆదరించి అభిమానించి ప్రోత్సహించే అందరికీ పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిర్ర సతీష్ పలువురు మిత్రులు ఆత్మీయులు అభినందించారు.

## అధికారుల ద్వారా దళిత బంధు లబ్దిదారుల ఎంపిక చేయాలి



కురవి, ఆగష్టు 28, (మనం న్యూస్): అధికారుల ద్వారా దళితబంధు లబ్ధిదారుల ఎంపిక చేయాలని కాంగ్రెస్ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్, టౌన్ ప్రెసిడెంట్ నారాయణ రాజేందర్ కుమార్ డిమాండ్ చేశారు. కురవి మండల దళిత విభాగం ఆధ్వర్యంలో దళిత బంధు అక్రమాలపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ మాట్లాడుతూ దళిత బంధు పథకం లబ్ధిదారుల ఎంపిక అధికారుల ద్వారా జరగాలని కోరారు. అదేవిధంగా లబ్దిదారుల ఎంపిక బి.ఆర్.స పార్టీ నాయకులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్సి లకు డా.బి.ఆర్. అంబేద్కర్ అభయహస్తం కింద పన్నెండు లక్షలు,ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పిస్తుందని,ఎస్సి, ఎస్టీ డిక్లరేషన్ నూటికి నూరుశాతం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బలగాని శ్రీను,మాలోత్ లింగ్యా నాయక్, మండల ఎస్సి సెల్ నాయకులు కమాండ్ల వీరన్న, మిరియాల లక్మయ్య, కమాండ్ల ఆనందం, మండల రాంచంద్రు, కోర్ని అనిల్,బి.సి నాయకులు తరాల వీరభద్రం, చిన్నం గణేష్, కత్తి వెంకన్న,ఎస్టీ నాయకులు బోడ సీతారాం,మూడు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ నూతన ఎస్పీగా చంద్రమోహన్

- నేడు బాధ్యతలు చేపట్టనున్న ఎస్పి



మహబూబాబాద్, ఆగస్టు 28, (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా గుండేటి చంద్రమోహన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం నాడు ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్ ఎస్పీగా పని చేస్తున్న శరత్ చంద్ర పవార్‌ను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీకి బదిలీ చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన చంద్రమోహన్ 2012గ్రూప్ 1 అధికారిగా పోలీస్ శాఖలో చేరారు. దేవరకొండ డిఎస్పీగా, కరీంనగర్ ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పని చేశారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా పనిచేసి ఇటీవలే నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం హైదరాబా దులోని డిజిపి కార్యాలయంలోని మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. చంద్రమోహన్ మంగళవారం అధికారికంగా మహబూబాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం అందరి బాధ్యత

- ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజట్ బలరామ కృష్ణ




కురవి, ఆగస్టు 28, (మనం న్యూస్): ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మహిళా శిశు సంక్షేమ శాఖ మహబూబాబాద్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా పై 2 రోజుల శిక్షణ కార్యక్రమం ను కురవి రైతు వేదిక నందు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ప్రజ్వల ఎన్జీవో సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే 3వ అతి పెద్ద నేరంగా ఉందని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురవుతున్నారని, మీరు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో అమలు చేయాలనీ కోరారు. ప్రజ్వల సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ మాట్లాడుతూ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 27500 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించినట్లు తెలిపారు. సైబర్ నేరాలకు సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. ఈ శిక్షణలో టీచర్లకు లఘు చిత్రల ద్వారా, బృంద చర్చల ద్వారా స్కిట్ ప్లేల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్, శివ, సూపర్ వైసర్లు రమణ వెంకటలక్ష్మి , డోర్నకల్ ప్రాజెక్ట్‌లోని కురవి 5 సెక్టర్స్ నుండి అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## సమాజ సేవకు దక్కిన ఉత్తమ సేవ అవార్డు

- నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు
- అవార్డు అందుకున్న మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



పెద్దవంగర, ఆగస్టు 28, (మనం న్యూస్): నేషనల్ హ్యూమన్ రైట్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణి కార్యక్రమంలో వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తికి ఉత్తమ సేవ అవార్డు వరించింది. సోమవారం రోజున హైదరాబాద్ బాబు జగ్జీవన్ రావ్ ఆడి టోరియంలో జరిగిన జాతీయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో సమాజంలో ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్, అనుమాండ్ల ఝూన్సీ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మిట్టకోల వెంకటరమణారావు, కేయూ మాజీ ప్రొఫెసర్ విజయ్ బాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ గత కొంతకాలంగా నేను చేసిన సమాజసేవలో భాగంగా వృద్ధులకు చలికాలంలో దుప్పట్ల పంపిణి, ఆరోగ్య విషయంలో ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు గుర్తింపుగా అవార్డు రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని, అవార్డు అందించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపడతానని తెలిపారు, మండల ఉపాధ్యక్షులు సోమారపు పరుశురాములకుకూడా అవార్డు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరీ నవీన్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, తోరూర్ మండల అధ్యక్షులు కొండ్లే ఉమేష్, రాష్ట్ర ఎన్విరాన్మెంట్ అధ్యక్షులు మహేష్, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి





- మాయమాటలు చెప్పేటోళ్లను నమ్మొద్దు
- రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్, ఆగస్టు 28, ( మనం న్యూస్): సీఎం కేసీఆర్ తోటే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భానోతు శంకర్ నాయక్ అన్నారు. సోమవారంమహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు సాలార్ తండా వద్ద 30 రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందంటే సీఎం కేసీఆర్ వల్లనే అన్నారు రాబోయే ఎన్నికలలో మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేసేవాళ్లు వస్తారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. 10 సంవత్సరాలలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు పెట్టి ప్రతి ఒక్కరికి సంక్షేమం వందే విధంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిందన్నారు. చేతకాని దద్దమ్మలు ఎన్నికల ముందు వచ్చి అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేసే అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు వారి మాటలు నమ్మకుండా మరోమారు కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చేస్తే దేశంలో ఇంకా ముందుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ,వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, డి ఈ ఉపేందర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ -3 విజయంలో గార్ల వాసి



గార్ల, ఆగస్టు 28, (మనం న్యూస్): చంద్రయాన్ -3 విజయంలో గార్లకు చెందిన గంజి వెంకటనారాయణ పాల్గొనడం గర్వకారణమని గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు అన్నారు. సోమవారంనాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో చంద్రయాన్-3 పై గార్ల వాసి ప్రముఖ ఇస్రో డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (తిరువనంతపురం) గంజి వెంకటనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రయాన్ 3 పై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ ప్రసంగంలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా రాకెట్ లాంచింగ్‌లో భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ ప్రయోగం ద్వారా చంద్రుని యొక్క దక్షిణార్ధ గోళంలో విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసే హీలియం వాయువు నిక్షిప్తమై ఉన్నట్లు ఒక కేజీ హీలియం ద్వారా ఒక సంవత్సరానికి సరిపడ విద్యుత్తును అందించవచ్చని తెలిపారు. అంతేకాకుండా తాను చంద్రయాన్ 3 రాకెట్ లాంచింగ్ నందు కావలసినటువంటి మెటీరియల్ విభాగం నందు ప్రముఖ వ్యక్తిగా ఉన్నానని ఇందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి పలు అనుమానాలను నివృతి చేశారు. ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఆర్ గోవింద్ రావు మాటాడుతూ గంజి వెంకటనారాయణ గార్లలో పుట్టి పెరిగి ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో విద్యార్థులు ఇలాంటి వ్యక్తులను ప్రేరణగా తీసుకొని దేశస్థాయిలో తమ భవిష్యత్తును పేరు పొందే విధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు గంజీ వెంకటనారాయణని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అడపాల ప్రసాదరావు,గంజి ఈశ్వర్ లింగం, (బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి ఉచిత నేత్ర అవయవ దాన ఆర్గనైజర్).అధ్యాపకులు వేముల రవీందర్, సత్యనారాయణ, సోమన్న, జోగ్యా, తోట నాగేశ్వరరావు, జి రాంబాబు, యు శ్రీనివాస్, సుజాత, ఆనంద్ కుమార్,రఘుబాబుగారు, స్రవంతి, సంధ్య నాన్ టీచింగ్ స్టాఫ్ విమల, అంబేద్కర్, రాజశేఖర్ సత్యనారాయణ, ముత్తయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



కేసముద్రం, ఆగస్టు 28, (మనం న్యూస్): మండలంలోని గాంధీనగరం గ్రామపంచాయతీ పరిధిలోని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం వేశారు. ప్రతి ఒక్క రైతు తమ పశువులకు టీకాలు వేయించుకొని పశుసంపదను పెంపొందించుకోవాలని, గాలికుంటు రాకుండా పశువులను కాపాడుకోవాలని కోరారు. గాలికుంటు వస్తే రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలంటే ప్రతి ఒక్క రైతు కూడా టీకాలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు ఉప్పలయ్య, సుధాకర్, సుభాని పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పట్ల హర్షం




గార్ల, ఆగస్టు 28, (మనం న్యూస్): చేవెళ్ల వేదికగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించిన ఏస్సి, ఎస్టీ డిక్లరేషన్ పట్ల గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ మాజీ ఎంపీపీ ఎంపిటిసి మాలోత్ వెంకట్ లాల్, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత సంసద్ బేగం ఎస్సీ సెల్ జిల్లా నాయకుడూ బాపనపల్లి సుందర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక గార్ల మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావురి వెంకట్రామయ్య ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ లు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ఎస్సీ ఎస్టీ కుటుంబాలలో వెలుగులు నింపిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్తో ప్రతి కుటుంబానికి అభయ హస్తంగా 12 లక్షల రూపాయలు పేద విద్యార్థులకు 10వ తరగతి నుంచి పీజీ వరకు స్కాలర్షిప్లు ఖాళీ స్థలంతో పాటు ఐదు లక్షలతో పక్కా ఇల్లు నిర్మించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటూ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లను రాష్ట్రంలో ఏర్పాటుచేసి సుమారు సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు కేటాయించే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకొని ప్రకటించడం ఎస్సీ, ఎస్టీ ప్రజలందరికీ శుభపరిణామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బనోత్ హతిరం, దీకొంద రాము, గోసూ నాగేష్, బాదం సురేందర్, కోల కుమార్ గౌడ్ సాయి కుమార్, పాల్గొన్నారు.

## రామానుజపురంలో దివ్యాంగుల పెన్షన్ ప్రారంభం

- అధిక మెజారిటీతో బిఆర్‌యస్‌ని గెలిపించాలి
- దంతాలపల్లి ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి



దంతాలపల్లి, ఆగస్టు 28, (మనం న్యూస్): దివ్యాంగుల పెన్షన్ 3016 రూపాయల నుండి 4016రూపాయలకు పెంచి ప్రతి వికలాంగులను,వారి కుటుంబాలను ఆదుకుంటున్న,ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, డోర్నకల్ శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ కు దంతాలపల్లి మండల ఎంపీపీ వొలాద్రి ఉమా,రైతు మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం,దంతాలపల్లి మండలంలోని రామానుజపురం గ్రామంలో దివ్యాంగులకు నూతన పెన్షన్ 4016రూపాయల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పటినుండి రాష్ట్రం అన్నీ రంగాలను అభివృద్ధి చేశారన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ ,కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నిర్వీరామంగా పంటలకు నీటిని విడుదల చేసి,ఇళ్ళు లేని పేదలకు గృహలక్ష్మి పథకం,దళితులకు దళితబంధు తో పాటు దేశంలో ఎక్కడా లేని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, ఈ నియోజకవర్గంలో,మళ్ళీ రెడ్యానాయక్ ఎమ్మెల్యే కావాలని,వారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మారాపు నాగయ్య, గ్రామ వార్డుమెంబర్లు వికలాంగులు పాల్గొన్నారు

## పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ మందుల పంపిణీ

పెద్దవంగర, ఆగస్టు 28, (మనం న్యూస్) : పశువులకు గర్భకోశ నివారణ మందులను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారు అందించారు. సోమవారం రోజున మండలంలోని పోచంపల్లి గ్రామంలో వర్ధక శాఖ, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ, నట్టల నివారణ, సూడి పరీక్షలకు ఉచితంగా మందులను పశుగణాభివృద్ధి సంస్థ ఈసీ మెంబర్ రాసాల సమ్మయ్యతో కలిసి డాక్టర్ బి రాజశేఖర్ పాడి రైతులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ పశువులన్నింటికీ ఉచితంగా మినరల్ మిక్చర్, నివారణ మందులు, ప్రభుత్వం తరపున వచ్చినటువంటి అన్ని రకాల మందులను పశువులకు అందిస్తామని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ చంద్రశేఖర్, సూపర్ వైజర్ అనిల్, గోపాలమిత్రులు వెంకన్న, చంద్రశేఖర్, మధు, మురళి, కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను పరిష్కరించాలి

• గ్రీవెన్స్‌డేల వినతులు స్వీకరించిన కలెక్టర్

ఖమ్మం, ఆగష్టు 28(మనం బ్యూరో) : ప్రజా వినతుల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం నందు ''గ్రీవెన్స్ డే''లో ప్రజలనుండిపలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు సత్వర చర్య నిమిత్తం బదలాయించారు. బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంకు చెందిన కె.బ్రమరాంబ తన భర్త రామాచారి వృద్ధాప్య పింఛను పొందుతూ 2021 సంవత్సరంలో మరణించారని అప్పటి నుండి నాకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను కోసం మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లగా రిజక్ట్ అవుతుందని, తనకు పింఛను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంకు చెందిన బేతుమల్ల రాములమ్మ భర్త నర్సయ్య (లేటు) తనకు వితంతు లేదా వృద్ధాప్య పింఛను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖస్తులను, పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంకు చెందిన షేక్ నజీర్ తాను బస్ పాస్కోసం ఆర్టిసి బస్సుస్టాండ్ నందు దరఖాస్తు చేసు కున్పటికి అధికారులు అట్టి దరఖాస్తును తిరస్కరించుచున్నారని తనకు బస్పాసు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యనిమిత్తం ఆర్టిసి



రీజినల్ మేనేజర్ను ఆదేశించారు. ఏన్కూరు మండలంకు చెందిన పొన్నెబోయిన రాములు,ఉమ్మినేని కృష్ణయ్య తమకు మేడిపల్లి సర్వేనెం. 24/ఇలో 6ఋ32 కుంటల భూమి కలదని అట్టి భూమికి సంబంధించి, తమ పక్కన సీలింగ్ పొలము సర్వే నెం.25లో గల దుగ్గిరాల గోపులు తండ్రి వెంకయ్య తమ పొలము 24/ఇలో ఉందని ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అట్టి భూమిని సర్వేచేయించి మాభూమికి, అతని భూమికి హద్దులు నిర్ణయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారును ఆదేశించారు. చింతకాని మండలం నేరడ గ్రామంకు చెందిన టి.లోకేష్ తండ్రి సీతారాములు (లేటు) తనకు కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామ రెవెన్యూ సర్వేనెం.128/ఈ/ఆ నందు 0.35 కుంటల భూమి తాత, తండ్రి నుండి వారసత్వముగా వచ్చినదని అట్టి భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కొనిజర్ల తహశీల్దారు ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి.విపాలెం గ్రామంకు చెందిన నల్లగట్ల శ్రీనివాస్ తాను దళిత కుటుంబంనకు చెందినవాడనని, తాను 15 సంవత్సరముల నుండి ఫోటోగ్రఫీ వృత్తిపై అనుభవం కలిగి ఉన్నానని తనకు దళితబంధు పథకం క్రింద అవకాశం కల్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పోరేషన్ను ఆదేశించారు. రఘునాథపాలెం మండలం గణేశ్వరంకు చెందిన జి.సతీష్బాబు తాను ఫారెస్టు అటవీ హక్కుల పట్టా మంజూరు విషయమై తాను దరఖాస్తు చేసుకోవడం జరిగినదని దానికి పాసుపుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కలెక్టరేట్ ఓ.ఎస్.ఇని ఆదేశించారు. అదనపు కలెక్టరు డి.మధుసూదన్నాయక్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా అధికారులు తదితరులు గ్రీవెన్స్లో పాల్గొన్నారు.

## సిబ్బంది హాజరును ప్రతి రోజూ పర్యవేక్షించాలి



ఖమ్మం, ఆగస్టు 28, (మనం బ్యూరో): ఐడిఓసి అధికారులు, సిబ్బంది హాజరును జిల్లా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సిబ్బంది హాజరు, జీవో 58 అమలుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐడిఓసి అధికారులు, సిబ్బందికి ఆధార్ ఎనబుల్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టంను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నట్లు తెలిపారు. విధులకు హాజరు అయిన వారు బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్‌లో తమ హాజరును నమోదుచేసుకొనేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. శాఖల వారీగా హాజరును కలెక్టర్ సమీక్షించి, అధికారులను సిస్టంలో హాజరు మెరుగు పర్చుకొనేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జీవో 58 లో నమోదయిన దరఖాస్తుల పరిశీలన ఈ వారంలోగా పూర్తిచేయాలన్నారు. అవసరమైన చోట అదనపు టీముల ఏర్పాటుచేసి, ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్లు స్లాట్ ప్రకారం పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీఓ విద్యాచందన, ఖమ్మం ఆర్డీవో గణేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉండేది ఎర్ర జెండా మాత్రమే

• సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్



తిరుమలాయపాలెం, ఆగస్టు 28, (మనం న్యూస్) : ప్రజలకు అండగా ఉండేది ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పేర్కొన్నారు. తిరుమలాయపాలెంలో గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య అధ్యక్షులు జరిగిన మండల విస్తృత జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ నుంచి గల్లి దాకా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది సిపిఎం ఒక్కటేనని, సమాజం మార్పు అంతిమ లక్ష్యమైన లక్ష్యం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తూనే నిరంతరం ప్రజా సమస్యల పట్ల పోరాటాలు చేస్తూ ఉంటామని, ఆ పోరాటాలు కొన్ని ఫలితాలు ఇచ్చిన ఇవ్వకపోయినా ప్రజలు అంటిపెట్టుకొని ఉంటామని ఆయన అన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రజలు తమను తప్పుగా అర్థం చేసుకుంటారని అయినా వారికి అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల మీద ఉంటుందన్నారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంలో పొత్తులు అవగాహనాల మీద కొన్ని అపోలో వస్తూ ఉంటాయని అవి కొన్ని వెంటనే ప్రజాక్షేత్రంలోనే తేలుతాయని అని సందర్భంగా అన్నారు. ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ పార్టీల ఎన్నికల పొత్తులు అవగాహనలో కార్యకర్తల ఇష్టం మేరకే ఉంటాయన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, మండల నాయకులు దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, వసుపంగు వీరన్న నాగటి సురేష్, కొత్తపల్లి వెంకన్న, బిగి రమేష్,దిండు మంగపతి, షేక్ ఇమామ్, నెరుసుల వెంకటేష్, నిర్మల రావు, ప్రసాద్, అల్లి యశోద, పుష్పమ్మ, కొమ్ము వెంకన్న, పల్లి రమేష్, రమేష్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ రోడ్డులో రెండో ఏఎన్ఎంల భారీ రాస్తారోకో

• క్రమబద్ధీకరణ హామీని అమలు చేయాలనీ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 28 (మనం ప్రతినిధి): గత 13 రోజులుగా సమస్యలు పరిష్కారం చెయ్యాలని సమ్మె చేస్తున్న ఏఎన్ఏంలు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయం ముందు పాల్వంచ రోడ్డులో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా ఎఎన్ఎంల న్యాయమైన సమస్యలు నోటిఫికేషన్ రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబడ్డీకరించేవరకు పోరాడుతామని అన్నారు. అవసరమైతే ప్రజా ఆరోగ్య శాఖ లోని అన్ని శాఖల ఉద్యోగులతో పోరాట వేదిక ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అయన తెలిపారు. మంత్రి హరీష్ రావు నిర్లక్ష్యంగా ఉండటం వలన ప్రజా ఆరోగ్య సేవలకు ఆటంకం జరుగుతున్నా, దున్నపోతు నిద్రలో మంత్రి ఉండటం నిర్లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కంచర్ల జమలయ్య, వేల్పుల మల్లికార్జున్, ఏఎన్ఏంల యూనియన్ జిల్లా అధ్యక్షులు సజ్జు బేగం, కార్యదర్శి ప్రియాంక, నాయకులు అరుణ, పార్వతి, సుమలత, పుష్ప, రాములమ్మ, సంధ్యారాణి, విరమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

• ఆడపడుచులకు ఆపద్భాంధవుడు సీఎం కేసీఆర్

• వైరా ఎమ్మెల్యే రాములు నాయక్



వైరా రూరల్, ఆగష్టు 28, (మనం న్యూస్) : వైరాలోని రైతు వేదికలో వైరా, కొనిజర్ల, కారేపల్లి మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంఎల్ఏ లావుడ్యా రాములు నాయక్ పంపిణీ చేశారు. వైరా తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఏ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆడపడుచులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అండగా ఉండాలని, బిడ్డ పుట్టిన దగ్గర నుంచి చివరి వరకు తోడుగా ఉండాలని లక్ష్యంతో న్యూట్రిన్ కిట్స్, కేసీఆర్ కిట్స్ అదేవిధంగా పెళ్లీడుకొచ్చిన ఆడబిడ్డలకు ఒక లక్ష 1001 16/- రూపాయలు ఇచ్చుకుంటూ వారికి మేనమామగా, అన్నగా, తండ్రిగా, తాతగా వారికి మనోధైర్యం కల్పిస్తున్నారని అన్నారు. ఆడపిల్లకి అనారోగ్యం వస్తే అన్ని విధాలా ఆదుకోవడానికి మహిళా సంరక్షణ పేరిట ఆరోగ్యలక్ష్మి లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. అందుకే రాబోయే రోజులలో ఆడపడుచులందరూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మూడోసారి ముఖ్యమంత్రిగా, వైరాలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి తహశీల్దార్ వి సురేష్, ఎంపీపీ వేల్పుల పావని, వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ ,ఎంపీపీ మాలోతు శకుంతల, జడ్పీ కోఆప్షన్ షేక్ లాల్ మహమ్మద్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణ అర్జునరావు, మూడు మండలాల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, ఉమా శంకర్, చిరంజీవి, జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు, మచ్చా బుజ్జి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, డేరంగుల బ్రహ్మం, రైతు సమన్వయ సమితి నాయకులు మాధవరావు, ప్యాక్స్ చైర్మన్ రవి, వైస్ ఎంపీపీ రావూరి శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, బోడపోతుల బాబు, కౌన్సిలర్ ఇమ్మడి రామారావు, సురేష్, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, సర్పంచులు సాదం రామారావు, విజయలక్ష్మి, అమ్మిక రామారావు, మిట్టపల్లి సత్యంబాబు -చైర్మన్, ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు, కారేపల్లి మండల నాయకులు అజ్మీర వీరన్న, నరేష్, వేల్పుల నరసింహారావు,కాటంరాజు ఎంపీటీసీ, సక్కుబాయి మహిళా అధ్యక్షురాలు, మండల యువజన విభాగం అధ్యక్షులు జీవ్వాజినాగరాజు, యువజన నాయకులు చల్లా సతీష్, నరేష్ దాసరి శ్రీను ,మెరుగు రత్నరాజు కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల సభతో మరొకసారి రుజువైన కాంగ్రెస్ ప్రభంజనం

• గడపగడపకు సోనియమ్మ సారె

• మేకల తండా పంచాయతీలో గడపగడపకు బాలాజీ నాయక్



కారేపల్లి రూరల్, ఆగస్టు 28 (మనం న్యూస్): తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చేవెళ్లలో జరిగిన కాంగ్రెస్ ప్రభంజనంతో మరొకసారి రుజువైందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్ అన్నారు. కడప గడపకు సోనియమ్మ సారే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని మేకల తండా గ్రామం లో విస్తృతంగా పర్యటించారు. మేకల తండా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం వల్ల ప్రజలకు జరిగే సంక్షేమ అభివృద్ధి ఫలాలను వివరించి తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా తట్టుకోలేని అధికార పార్టీ నాయకులు అర్థంలేని విమర్శలు చేస్తున్నారన్నారు. చేవెళ్ల సభలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సిఎల్పీ లీడర్ భట్టి విక్రమర్క ఎస్సీ ఎస్టీ ప్రజల కొరకు ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించడం సంతోషకరమైన విషయం అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని 9 ఏళ్లలో చెప్పిన మాటలకు చేసిన పాలనకు ఎటువంటి పొంతన లేదని అన్నారు. ఇప్పటికే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్తో కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు చేరువైందని, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్తో బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ అని మరొక్కసారి రుజువైందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయంతో తీరని అన్యాయం జరిగిందని, ధరణిలోని లోపాలను అధికార పార్టీ నాయకులు ఆసరాగా చేసుకుని అమాయక గిరిజన భూములను కొల్లగొడుతున్నారన్నారు. సాగులో ఉన్నా ధరణిలో పేరు రాక భూములను కోల్పోవాల్సిన పరిస్థితిని గిరిజన బిడ్డలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రశ్నించడానికి అవకాశం లేకుండా నియంత పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అనిని ప్రజా సంక్షేమం అభివృద్ధిని ఎవరు ఆపలేరు అన్నారు. ఎస్సీ, ఎస్టి డిక్లరేషన్‌లో అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షలు, ఇళ్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 6 లక్షల ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18%, ఎస్టిలకు 12% రిజర్వేషన్లు, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్‌కు 750 కోట్లు నిధులు కేటాయింపు, ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక గురుకుల స్కూల్స్ ఏర్పాటు, ఐదు కొత్త ఐటిడిఏ కేంద్రాలు ఏర్పాటు మరియు 9 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ పోడు భూమి పట్టాల పంపిణీ, టిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కున్న అసైన్డ్ భూములు తిరిగి లబ్ధిదారులకు అందజేత, ప్రతి గూడెం, తండా పంచాయతీలకు ఏటా 25 లక్షలు కేటాయింపు ఇలాంటి అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ డిక్లరేషన్ లు దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షుడు సంతోష్, సింగరేణి మండల నాయకులు అప్సర్, హర్ష నాయక్, సింగరేణి మండల బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా తదితరులు పాల్గొన్నారు.

## 31 నుంచి సమ్మె బాటలో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది

• స్వీపర్ నుంచి స్టాఫ్ నర్స్ వరకు సమ్మె

• మూత పడనున్న ఆరోగ్య కేంద్రాలు



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 28, (మనం ప్రతినిధి): 31 నుండి సమ్మె బాటలో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది వెళ్లనున్నట్లు ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడం జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద్ తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా, జిల్లా ఏఐటీయూసీ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, 16 ఏళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ లో వివిధ కేటగిరిలలో స్టాఫ్ నర్స్, ఎల్టి, పార్మాసిస్టు .డేటా ఎంట్రీ ఆపరేటర్స్, స్వీపర్లు, శానిటేషన్ సిబ్బంది, చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్నారని నేటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయక పోవటం శోచనీయమని అన్నారు. ఈ నెల 31నుంచి నేషనల్ హెల్త్ మిషన్ అల్ కేడర్ల ఉద్యోగులు సమ్మె బాట పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి సమ్మె నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కె జమలయ్య, మల్లికార్జన్, సునీత, వీ. శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్, ప్.పావని, అజమా త్, ఎం. సంగీత, పీ.ప్రశాంత్, కే. సౌందర్య, ట్.సుమలత, జీ.లక్ష్మి, రాములమ్మ, శేషమ్మ, జి.వెంకటేశ్వర, పెద్దమ్మ, చ.సునీత, ఎం.జ్యోతి, ఆర్.లత, ఎం.స్ఫూర్తి కుమారి, ఎం.స్పందన, బి.దిలీప్, జ్.సుధాకర్, డీ.సరిత, జి.శ్యామల, స్.రాధమ్మ, జి.సరళకుమారి, కే.యాకుబ్ రెడ్డి, న. శ్రీనివాసరావు, బి.లక్సమం, బి.ద్వారకానాద్, ట్.లక్ష్మి, బి.లలిత, బి.సు మతి, ఎం.మేరీ, కే.అచ్చమ్మ, డీ.వీరన్న, కే.నాగమణి, డ్.సంధ్యారాణి తదితరాలు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

• ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి



భద్రాచలం, ఆగస్టు 28, (మనం న్యూస్) : గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న రెండోవ ఏఎన్ఎం లో సమస్యలు పరిష్కరించాలని, భద్రాచలం స్థానిక దీక్షా శిబిరం నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం ప్రాజెక్ట్ అధికారి కి వినతి పత్రం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ మాట్లాడుతూ సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని పై అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్ల సాయి కుమార్ మాట్లాడుతూ 2006 నుండి ఇప్పటివరకు నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని 2/2023 జీవో ను రద్దు చేయాలని అన్నారు. స్వరాష్ట్ర పాలనలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలు రద్దుచేసి రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు.13 రోజులుగా రాష్ట్రం వ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలు సమ్మె చేస్తుంటే గ్రామాల్లో విష జ్వరాలతో అంటూ రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తని విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మెను విరమింప చేసే విధంగా చర్చలు జరిపి సమ్మెను విరమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబాలనాగమ్మ. వీరభద్రమ్మ సమ్మక్క స్వరాజ్యలక్ష్మి విజయలక్ష్మి స్వాతి పూర్ణ పద్మ ముత్తమ్మ శ్యామల భూలక్ష్మి భద్రమ్మ సరస్వతి విజయ సుభద్ర స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకూ కాంగ్రెస్ ప్రచారం

• సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా జెడ్పీ చైర్మన్ అడుగులు

• హారతులతో స్వాగతం పలికి, రాఖీలు కట్టిన సోదరీమణులు



ఇల్లందు, ఆగస్టు 28 (మనం న్యూస్): ఇల్లందు పట్టణంలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య మున్సిపాలిటీ పరిధిలోని 20, 21వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, వార్డుల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను స్వయంగాఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మెన్ యదల్లపల్లి అనసూర్య,ˊపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియేలు, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, మున్సిపల్ కౌన్సలర్ పత్తి స్వప్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీ.వీ భద్రం, వెంకటనారాయణ, ఇమామ్, కుక్కల వెంకటేశ్వర్లు,ఈసం లక్ష్మణ్,నీలపు రమేష్, అమృత కౌషిక్, ఉల్లంగి సతీష్, మహిళా నాయకురాళ్ళు గాలి స్వరూప, నిర్మల, సన్నాయిల సరస్వతి, మధారమ్మ, సునిత, సుశీల, చెంచమ్మ, బానోత్ శారదా, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస రావు, దుర్గా, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, కల్తీ పద్మ, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, తాటి బిక్షం, ముక్తి కృష్ణ,ఊరుగోండ ధనుంజయ్, ఆముదాల ప్రసాద్, గుగ్లోత్ నాగార్జున, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్,పాయంఆంజనేయులు,పత్తి రంజిత్, ఎరసంగి వెంకన్న, శెట్టి రవి, శివరాత్రి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు తల ఎత్తుకుని బతకాలి



- ఎమ్మెల్సీ కవిత ,మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ, ఆగస్టు 28, (మనం న్యూస్): తెలంగాణలోని ప్రతి రైతు తలఎత్తుకుని బతకాలని పరితపిస్తూ పనిచేస్తున్న గొప్ప రైతు నాయకుడు సీఎం కేసీఆర్ అని రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. చౌట్ పల్లి గ్రామానికి ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు కోట్లాది రూపాయలతో గ్రామ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అనీ, ఇలాంటి అభివృద్ధి ప్రదాత ఒకదిక్కు అబద్ధపు మాటలు చెప్పే పార్టీలు మరోదిక్కు అన్నారు. తొమ్మిది ఏళ్లుగా 46 కోట్ల నిధులతో చౌట్పల్లి కి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఐదు రోజుల్లో పసుపు బోర్డ్ తెస్తాను అని అబద్ధపు హామీ ఇచ్చి గెలిచిన అరవింద్ ఇక్కడి ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. తొమ్మిది ఏళ్ల క్రితం వ్యవసాయం, సాగునీరు, కరెంట్ పరిస్థితి ఎట్లా ఉండే ఇపుడు ఎలా ఉందో చూడాలని అన్నారు.బిజెపి అధికారం లోకి వచ్చినాక నిత్యావసర వస్తులతో పాటు అన్నిటినీ పెంచుతూ వస్తున్నారనీ వంటింట్లో ప్రతి వస్తువు ధర రెట్టింపు కావటానికి కారణం బిజెపి నాయకులనీ అన్నారు.కేవలం దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకోవలని చూస్తున్నది బిజెపి పార్టీ అని ఇక కాంగ్రెస్ పార్టీ హయం లో కూడా రాష్ట్ర ప్రజలకు మేలు జరగలేదన్నారు.ఎమ్మెల్సీ కవిత మాట్లడుతూరైతు కష్టం తెలిసిన వ్యక్తి సీఎంగా ఉన్నారు కాబట్టే సాగు నీరు ప్రతి పంటకు అందుతుందని అన్నారు.తెలంగాణ ఎంత అభివృద్ధి జరిగిందా లేదా అనటానికి మారుమూల పల్లె చౌట్ పల్లి నీ చూస్తేతెలిసిపోతందన్నారు.10 ఏళ్లలో ఈ గ్రామానికి 47 కోట్ల నిధులు వచ్చాయి.మన బిడ్డ సీఎంగా ఉన్నాడు కాబట్టే గ్రామాలు అభివృద్ధి పతంలో నడుస్తున్నాయన్నారు.రాష్ట్ర సంపద పెరుగుతుంది కాబట్టి గ్రామాలకు పంచి పెడుతున్నామని, కానీ ఏమీ అభివృద్ధి చేయని కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సునిల్ రెడ్డి ఎంచుకున్న పార్టీ కరెక్ట్ కాదన్నారు.బిడీ కార్మికుల కోసం సీఎం కేసీఆర్ మోర్తాడ్ నుండే మొదటి సారి విజ్ఞప్తి చేశారని,మిగిలి పోయిన వారికి కూడా తప్పక ఇప్పిస్తామన్నారు.బిజెపి, కాంగ్రెస్లతో అయ్యేది లేదు పోయ్యేది లేదన్నారు.ఇపుడు ఇచ్చే అన్ని పథకాలు వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో యాధ తథంగా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి,రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థికసాయం



భీంగల్, ఆగస్టు 28 (మనం న్యూస్) : భీంగల్ మండల కేంద్రానికి చెందిన కొండూరు కీర్తన తీవ్రమైన డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నారు.సోమవారం కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ ఆమెను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు.ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం10వేల రూపాయల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి, కుంట రమేష్, బోజ గౌడ్, అనంత్ రావ్,జేజే నర్సయ్య, గోపాల్, రవి, అశోక్, పల్లే శేఖర్,రంజిత్, సేవాలాల్, ఆకాష్, సురేష్ దైడి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజావాణికి 132 ఫిర్యాదులు



నిజామాబాద్, ఆగస్టు 28 (మనం న్యూస్) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 132 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్తో పాటు అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ డీపీఓ జయసుధలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలందాలి



భద్రాచలం, ఆగస్టు 28, ( మనం న్యూస్): ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి,మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్లో ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కొరకు ,స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, గురుకులం పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు,గురుకులం పాఠశాల సీట్ల మార్పిడి కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చేరడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, పోడు భూములకు పట్టాలు ఇప్పించుట, ఆన్లైన్లో పొందుపరచుట కొరకు, రైతుబంధు రుణం ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారనీ ఆయన తెలుపుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్ రాజ్, ఏవో భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, ఉద్యానవనాధికారి అశోక్ కుమార్, డి టి ఆర్ ఓ.ఎఫ్.ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏపీఓ పవర్ మునీర్ భాష, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, హె చ్ ఈ ఓ దుర్గయ్య, జేడీఎం హరి కృష్ణ, సిబ్బంది వెంకటేశ్వర్లు, సుగుణ, మణికుమారి, స్వాతి, వరలక్ష్మి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## భూ కేటాయింపు విషయంలో సవతి ప్రేమ



బోధన్, ఆగస్టు 28, (మనం న్యూస్): పట్టణంలో స్మశాన వాటికల కొరకు భూమి కేటాయించే విషయంలో నాయకులు, ప్రభుత్వ అధికారులు పక్షపాత ధోరణి విడనాడాలని బోధన్ బిజెపి నాయకులు సూచించారు. సోమవారం బోధన్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వర్గాలకు స్మశానవాటికల కొరకు భూమిని కేటాయించే సందర్భంలో తమ ఓటు బ్యాంకును బలపరుచుకునేందుకు అధికార పార్టీ నాయకులు అత్యంత విలువైన భూమిని ఒక వర్గానికే కట్టబెట్టి వారి మెప్పు పొందే ప్రయత్నం చేస్తున్నారని, మిగతా వర్గాల వారిపై సవతి ప్రేమ చూపించడం సరికాదని బిజెపి నాయకులు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, కందికట్ల శ్రీనివాస్, గుంత గంగాధర్, వి శ్రీనివాస్, గాదెసందీప్, శ్రీకాంత్, భూమయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల నియోజకవర్గానికి 300 చొప్పున అందిస్తాం

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



ఆర్మూర్, ఆగస్టు 28,(మనం న్యూస్) : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ బిసి కుల వృత్తులలో అర్హులైన లబ్ధిదారులకు లక్ష రూపాల ఆర్థిక సహాయం చెక్కులను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం లో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని పనులు పేదల కోసం సీఎం కేసీఆర్ చేస్తున్నారని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నారు. సాగు నీరు,ఉచిత కరెంట్ ,తాగునీటి కోసం లక్షల కోట్లు ఖర్చు చేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు. బిసిలకు చేసే ఆర్థిక సహాయం నిరంతరంగా కొనసాగుతదనీ, ప్రతి నెల నియోజక వర్గానికి 300 చొప్పున అందిస్తామని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి కూడా కేసీఆర్ మాత్రమే ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.

## సింగరేణి వైద్య శిబిరానికి విశేష స్పందన

- ముఖ్యఅతిథిగా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్

మణుగూరు, ఆగస్టు 28, (మనం న్యూస్) : సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని తీర్లపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో సోమవారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా తిర్లపురం నందు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి మొత్తం 180 మంది వైద్య సేవలు అందుకోవడం ఎంతో సంతృప్తినిచ్చింది. ఈ వైద్య శిభీరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరుగుతుంది. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించబడే వైద్య శిభిరాలను పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగపర్చుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసినదిగా తెలిపారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులు వెంకట రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎంతగానో ప్రబలుతున్నాయి. వాటి నుంచి కాపాడుకోవడానికి గాను ప్రజలందరు ఇంటా బయట పరిశుభ్రతను పాటించాలి. ఏదైనా ఆహారం తీసుకున్న ప్రతి సారి తప్పనిసరిగా చేతులను శుభ్రపర్చుకోవాలి. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు దోమల వల్ల సోకుతాయి కాబట్టి ఇంటి పరిసరాల్లో పూల కుండీల్లో, మురికి కాలువల్లో నీరు నిలువ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. కాచి వడబోసిన నీటిని తాగాలి, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి పర్యావరణ అధికారి జె శ్రీనివాస రావు, తిర్లపురం గ్రామ సర్పంచ్ పాయం కామరాజు, ఎంపిటిసి లక్ష్మయ్య, సింగరేణి ఆసుపత్రి మహిళా డాక్టర్ స్పందన, తీర్లపురం వార్డ్ మెంబర్లు తాటి శ్యామల, సుజాత, గ్రామ పెద్దలు మానది వెంకటయ్య, నిమ్మల భాస్కర్, పాఠశాల ప్రధానోపాధయురాలు ధనలక్ష్మి, సింగరేణి ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ఈ వనజ, సంబంధిత సిబ్బంది శ్రీకాంత్, విజయ్ కుమార్, ఆశ వర్కర్ సీత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బిఆర్ఎస్లో చేరిక



బాల్కొండ ఆగస్టు 28, (మనం న్యూస్) : కేసీఆర్ జనరంజక పాల న, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై భీంగల్ మండలం గోనుగొప్పుల గ్రామానికి చెందిన మండల బీజేపీ ఎస్టీ సెల్ కోశాధికారి దరావత్ రవీందర్ నాయక్ ఆయన అనుచరులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారాస పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

## వినియోగదారుల సమాచార కేంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధాకర్

తొర్రూరు ఆగస్టు 28 (మనం న్యూస్): వినియో గ దారుల సమాచార కేంద్రం రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శిగా తొర్రూరుకు చెందిన వింజమూరి సు . దాకర్ నియమితులయ్యా రు. ఆయన ప్రస్తుతం మ హబూబా జిల్లా వినియో గదారుల సమాచార కేం ద్రం



ఇన్చార్జిగా వ్యవ హరి స్తున్నారు. తాజాగా హైద రాబాదులో ఆయా జిల్లాలకు చెందిన డిసిఐసి కమిటీ ప్రతిని .దులతో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా మా యావర్ రాజేశ్వర్ నిజామాబాద్),రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వింజమూరి సుధాకర్ ( మహబూ బాబాద్), రాష్ట్ర ఉపాధ్య క్షులుగా ప్రొఫెసర్ రతన్ సింగ్ హను మకొండ), బాలలింగయ్య (మహబూబ్ నగర్), సహాయ కార్య దర్శిగా పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (సూర్యాపేట), కోశాధికారిగా చింతమళ్ళ గురువయ్య (నల్గొండ), కార్యనిర్వాహక కార్యదర్శి గా లక్ష్మణ్ కుమార్, (కరీం నగర్)కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్ (మెదక్), దీక్షితులు (రంగారెడ్డి), చిక్కిల్లి మధు బాబు (మేడ్చల్ మల్కాజ్గిరి), బి సువర్ణ (కామారెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న గొల్లపల్లి మహేష్




తొర్రూర్, ఆగస్టు 28, ( మనం న్యూస్): నేషనల్ హ్యూమన్ రైట్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణి కార్యక్రమంలో తొర్రూరు మండలం వెలికట్టె గ్రామానికి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ఎన్విరాన్మెంటల్ అధ్యక్షులు గొల్లపల్లి మహేష్ కు ఉత్తమ సేవ అవార్డు వరించింది, సోమవారం రోజున హైదరాబాద్ బాబు జగ్జీవన్ రావ్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో సమాజంలో ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్,అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మిట్టకోల వెంకటరమణారావు మరియు కేయూ మాజీ ప్రొఫెసర్ విజయ్ బాబు గార్ల చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంతకాలంగా నేను చేసిన సమాజసేవలో భాగంగా వీర ప్రజలకు బియ్యం పంపిణి, ఆరోగ్య విషయంలో ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు గుర్తింపుగా అవార్డు రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని, అవార్డు అందించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు, రానున్న కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపడతానని తెలిపారు, మండల ఉపాధ్యక్షులు సోమారపు పరుశురాములకు కూడా అవార్డు రావడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరీ నవీన్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, తోరూర్ మండల అధ్యక్షులు కొండ్లే ఉమేష్, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని పరిశీలించిన ఏఆర్ ఏసీపీ



ఏన్కూరు, ఆగస్టు 28, (మనం న్యూస్): ఏన్కూరు పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని సోమవారం ఖమ్మం ఏఆర్ విభాగం ఏసీపీ నర్సయ్య పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ వెనుక పోలీసుల క్వార్టర్స్ కోసం 1.22 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. అయితే అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. జిల్లావ్యాప్తంగా పోలీస్ క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాలను ఏఆర్ ఏసీపీ నర్సయ్య పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా ఏన్కూరులోని స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు. స్థల హద్దులను చూశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాదావత్ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా కృషి

- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు



తొర్రూరు, ఆగస్టు 28 (మనం న్యూస్): ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య అందేలా కృషి చేస్తానని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరు గొమ్ముల సుధాకర్ రావు అన్నారు.ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్గా నియమితులైన డాక్టర్ సుధాకర్ రావును సోమవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, పట్టణవాసులు,ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.అనుభవం,వైద్యంపై పరిజ్ఞానం ఉన్న డాక్టర్ సుధాకర్ రావు లాంటి వ్యక్తికి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్గా బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని ధరావత్ విమల అభిప్రాయపడ్డారు.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్గా సీఎం కేసీఆర్ నియమించడం గర్వకారణంగా భావిస్తున్నానని, సరైన సమయంలో సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. పని చేసుకుంటూ పోతే ఎవరికైనా ఏదో ఓ సమయంలో అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని, ఏ ఒక్క నాయకుడు అవకాశాల విషయంలో తొందరపాటు తగదన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు సుధాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.పేదలకు ఆరోగ్యశ్రీ సేవలను మరింత చేరువ చేయడం, పీహెచ్సీల్లో పనిచేస్తున్న వైద్యులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి పీహెచ్సీలను సైతం ఆరోగ్య శ్రీకి అనుసంధానించిందని,ఇది పేదలకు వరంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ డీఓ శంకర్,ట్రస్టు ప్రతినిధి లోకేష్ లు ఉన్నారు.

## కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భద్రాచలం, ఆగస్టు 28 (మనం న్యూస్): కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ లో సూపరింటెండెంట్ రమేష్కి భద్రాచలం తెలుగుదేశం నాయకులు సోమవారం వినతిపత్రం అందచేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ముఖ్యంగా దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూములు, దళిత బంధు, బీసీలకు,మైనార్టీలకు ఆర్థిక సాయం అలాగే భద్రాచలం డివిజన్ ని పూర్తిగా విస్మరించిందని, భద్రాచల రామాలయ అభివృద్ధికి ఇస్తున్న 100 కోట్లు అలాగే భద్రాచలం అభివృద్ధికి ఇస్తానన్న 1000 కోట్లు నేటి వరకు వంద రూపాయలు కూడా ఇవ్వలేదని తక్షణమే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వినతి పత్రంలో సూచించారు. ఈ కార్యక్రమంలో కొడాలి శ్రీనివాస్, ఖమ్మం పాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం,అభినేని శ్రీనివాసరావు,కొడాలి చంటి, లాయర్లు రవితేజ, రామకృష్ణ ,పసుపులేటి రాంబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# అన్నగారికి వందనం



న్యూఢిల్లీ/అమరావతి, ఆగస్టు 28 (మనం న్యూస్): భారతీయ సినిమా చరిత్రలో నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) ఎంతో ప్రత్యేకమని.. రాజకీయాల్లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన రూ.100 స్మారక నాణేన్ని రాష్ట్రపతి విడుదల చేశారు. రాష్ట్రపతి భవన్లోని సాంస్కృతిక కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ కృష్ణుడు, రాముడు వంటి పాత్రల్లో ఎన్టీఆర్ నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని చెప్పారు.

కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించిన ఎన్టీఆర్.. స్వయంకృషితో సినీ రాజకీయ రంగాల్లోకి వచ్చి.. తన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. ఇండస్ట్రీలో అత్యున్నత స్థానాన్ని చేరుకుని..ఆ తరువాత తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగు దేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాణేన్ని విడుదల చేసింది. రూ.100 నాణెం 44 మిమీ వ్యాసం కలిగి ఉంది. 50శాతం వెండి, 40శాతం రాగి,



5శాతం నికెల్, 5శాతం జింక్తో రూపొందించబడింది. దీన్ని ఏదైనా బ్యాంకులో లేదా రిజర్వ్ బ్యాంక్ కౌంటర్లో కొనుగోలు చేయవచ్చు. ఒక్కో నాణెం ధర రూ.4,160 ఉంటుంది. నాణెంతో పాటు, తెలుగు ప్రైడ్‌గా పేరొందిన ఎన్టీఆర్ చరిత్రాత్మక జీవిత ప్రయాణాన్ని వివరించే నాలుగు పేజీల పుస్తకాన్ని కూడా కొనుగోలుదారులకు అందించనున్నారు. నాణేనికి ఒకవైపు మూడు సింహాలు, అశోకచక్రం ఉండగా, మరో వైపు హిందీలో హిందీలో 'నందమూరి తారక రామారావు శతజయంతి' అని చెక్కబడిన ఎన్టీఆర్ చిత్రం ఉంది. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను సూచించేందుకు నాణెం 1923-2023 సంవత్సరాలతో గుర్తించబడింది.

ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ తనయులు నందమూరి బాలకృష్ణ, మోహనకృష్ణ, రామకృష్ణ, కుమార్తెలు పురందేశ్వరి, భువనేశ్వరితో పాటు ఇతర కుటుంబసభ్యులు హాజరయ్యారు. వీరితో పాటు టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కింజరాపు రామ్మోహన్నాయుడు, గల్లా జయదేవ్, కేశినేని నాని, వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, మాజీ ఎంపీలు సుజనా చౌదరి, కంభంపాటి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్కు సినీ, రాజకీయ రంగాల్లో సన్నిహితంగా మెలిగిన మరికొంతమంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

ఎన్టీఆర్ స్మారక నాణేన్ని విడుదల చేసిన భారత రాష్ట్రపతికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎన్టీఆర్ ప్రపంచ సంపద. తెలుగువారందరికీ ఈ కార్యక్రమం ఎంతో గర్వకారణం. భిన్నాభిప్రాయాలు, హద్దులు, రాజకీయ అనుబంధాలకు అతీతంగా ఎన్టీఆర్ తెలుగువారందరినీ ఏకం చేశారు దేశ రాజకీయాలకు దశ, దిశ నిర్దేశించిన వ్యక్తి ఎన్టీఆర్ అని.. ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు.

**- టీడీపీ అధినేత చంద్రబాబు**



## అన్ని తరాలకు ఆదర్శ హీరో..

మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే తెలియని వారు ఉండరని చెప్పారు. మహిళకు ఆస్తిలో హక్కు కల్పించింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తిరుపతిలో మహిళా వర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీఆర్ ఒకతరం హీరో మాత్రమే కాదని.. అన్ని తరాలకు ఆదర్శ హీరో అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు.

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

## ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల

- మనవడిగా గర్విస్తున్నానన్న లోకేశ్



ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ స్మారక నాణెం ఆవిష్కరించడం తెలుగుజాతికి దక్కిన గొప్ప గౌరవమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగువాడిగా, తెలుగుదేశం పార్టీ వాడిగా, నందమూరి తారక రామారావు మనవడిగా గర్విస్తున్నానన్నారు. ఎన్టీఆర్ కథానాయకుడు, ప్రజాసేవకుడు, తెలుగుజాతిని ఒక్కతాటిపై నడిపించిన మహానాయకుడని కొనియాడారు. కోట్లాది హృదయాల్లో దేవుడై కొలువైన ఎన్టీఆరే తమ స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. శకపురుషుడు శతజయంతిని చరిత్రలో నిలిచిపోయేలా ఎన్టీఆర్ స్మారక నాణె విడుదల చేసిన గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, కేంద్ర ప్రభుత్వానికి లోకేశ్ ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. ఎన్టీఆర్ స్మారక నాణాన్ని రాష్ట్రపతి ముర్ము సోమవారం విడుదల చేశారు.

## తొలిసారి వ్యక్తి చిత్రంతో నాణెం ముద్రణ: మింట్ చీఫ్ మేనేజర్ వీఎన్ఆర్ నాయుడు

'ఎన్టీఆర్ స్మారక నాణెం హైదరాబాద్‌లోనే తయారైంది. హైదరాబాద్ మింట్‌లో తొలిసారి వ్యక్తి చిత్రంతో నాణెం ముద్రించాం. ఇది మార్కెట్‌లో చలామణి కోసం కాదు. తొలి విడతలో 12 వేల స్మారక నాణేలు ముద్రించాం. రూ.3,500 నుంచి రూ.4,850 వరకు నాణేల ధర ఉంటుంది. ఆన్‌లైన్, హైదారాబాద్‌లో 3 చోట్ల నాణేలను విక్రయిస్తున్నాం. డిమాండ్‌కి తగినంతగా నాణేల సరఫరా లేదు' అని మేనేజర్ తెలిపారు.

## నడ్డాతో చంద్రబాబు మాటామంతీ

రాష్ట్రపతి భవన్‌లో ఎన్టీఆర్ స్మారక నాణెళిన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేసిన సందర్భంగా ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో టీడీపీ అధినేత చంద్రబాబు మాటా మంతీ ఆసక్తికరంగా మారింది. దేశ రాజకీయాలతో పాటు, ఏపీ రాజకీయాలపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగిందన్న అనుకుంటున్నారు. ఏపీలో జగన్ పాలన వైఫల్యాలను జేపీ నడ్డాకు చంద్రబాబు వివరించినట్లు సమాచారం. ఓటర్ల



తొలగింపు అక్రమాలనూ నడ్డా దృష్టికి చంద్రబాబు తీసుకొచ్చారు.

# రోవర్ ముందు భారీ గొయ్యి..



బెంగళూరు/శ్రీహరికోట, ఆగస్టు 28 (మనం న్యూస్): జాబిల్లి దక్షిణ ధ్రువం సమీపంలో అడుగుపెట్టిన చంద్రయాన్-3 ప్రజ్ఞాన్ రోవర్ తన పరిశోధనల్లో నిమగ్నమైంది. ఈ క్రమంలోనే అది ప్రయాణిస్తున్న మార్గంలో లోతైన గొయ్యి కన్పించింది. దీంతో వెంటనే అప్రమత్తమైన ఇస్రో శాస్త్రవేత్తలు.. రోవర్ రూట్ను మార్చారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఇస్రో సోమవారం ఎక్స్ (ట్విటర్)లో అప్డేట్ ఇచ్చింది. ఆగస్టు 27న రోవర్ ఉన్న ప్రాంతానికి మూడు మీటర్ల దూరంలో గొయ్యి కన్పించింది. నాలుగు మీటర్ల వ్యాసంతో భారీ గొయ్యి ఉంది. దీంతో తన మార్గాన్ని మార్చుకోవాలని రోవర్‌కు కమాండ్ ఇచ్చాం. ప్రస్తుతం రోవర్ తన కొత్త మార్గంలో సురక్షితంగా ప్రయాణిస్తోంది అని ఇస్రో రాసుకొచ్చింది. ఆ గొయ్యి ఫొటోను కూడా షేర్ చేసింది. రోవర్‌లోని నావిగేషన్ కెమెరా ద్వారా ఈ గొయ్యిని గుర్తించినట్లు ఇస్రో వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త మార్గంలో రోవర్ ప్రయాణించిన గుర్తులను కూడా పంచుకుంది.

### చందమామ ఉపరితలంపై ఉష్ణోగ్రత ఎంతంటే..

ఈ మిషన్కు సంబంధించిన మొదటి శాస్త్రీయ పరిశోధన వివరాలను ఇస్రో ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. విక్రమ్ ల్యాండర్‌లోని 'చంద్రాస్ సర్ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్‌పరిమెంట్' (చాస్టే) పరికరం.. చందమామ ఉపరితలంపైన, కాస్త లోతులో సేకరించిన ఉష్ణోగ్రతల గణాంకాలను గ్రాఫ్ రూపంలో వెల్లడించింది. తాజాగా చంద్రుని ఉపరితలంపై 50.5 డిగ్రీల సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలుంటే, 80 మి.మీల లోతులో మైనస్ 10 డిగ్రీల సెల్సియస్‌గా ఉన్నట్లు చాస్టే గుర్తించినట్లు ఇస్రో తెలిపింది.

### సూర్యుడిపై పరిశోధనలు..

సూర్యుడిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో కీలక మిషన్‌కు సిద్ధమైంది. ఇందుకోసం రూపొందించిన 'ఆదిత్య ఎల్-1'ను సెప్టెంబర్ 2న ఉదయం 11.50 గంటలకు శ్రీహరి కోట నుంచి ప్రయోగించనున్నట్లు తెలిపింది. దీనిని పీఎస్ఎల్వీ-సి57 రాకెట్ నింగిలోకి మోసుకెళ్లనుంది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో చేపడుతున్న తొలి మిషన్ ఇదే కావడం విశేషం. కరోనాగ్రఫీ పరికరం సాయంతో సౌర వాతావరణాన్ని లోతుగా పరిశోధించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశం. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, ఆస్ట్రేలియా, ఇతర దేశాల అంతరిక్ష సంస్థల సాయంతో సూర్యుడిపై అధ్యయనాలను ఇస్రో చేపడుతోంది. ప్రయోగాన్ని వీక్షించేందుకు సాధారణ పౌరులకు అవకాశం కల్పిస్తున్నట్టు ఇస్రో పేర్కొంది. ఇందుకోసం ఆగస్టు 29 (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇస్రో వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపింది.



## భారత్‌కు రాలేను: పుతిన్..



మాస్కో, ఆగస్టు 28 : వచ్చే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో జరగబోయే జీ-20 సమావేశాలకు భారత్ సిద్ధమవుతోంది. ఈ సమావేశాలకు ప్రపంచ దేశాల నుంచి నేతలు, ప్రముఖులు హాజరుకానున్నారు. మరోవైపు.. జీ-20 సమావేశాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరు కావడం లేదు. ఈ మేరకు పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోదీకి చెప్పారు. పుతిన్ బదులుగా రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హాజరు కానున్నట్టు తెలిపారు. వివరాల ప్రకారం.. భారత్లో జీ-20 సదస్సు నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసినట్లు పీఎంవో సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో జరగనున్న జీ-20 సదస్సులో పాల్గొనేందుకు తాను భారత్‌కు రాలేనని పుతిన్.. మోదీకి తెలిపారు. సెప్టెంబరు 9, 10 తేదీల్లో జరిగే సదస్సులో రష్యా తరపున విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పాల్గొంటారని పుతిన్ స్పష్టం చేశారు. రష్యా నిర్ణయంపై, భారత్ అధ్యక్షతన జరుగుతున్న జీ-20 సమ్మిట్ కార్యక్రమాలకు రష్యా మద్దతు ఇచ్చినందుకు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అనేక అంశాలపై పురోగతిని సమీక్షించారు. గత వారం దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పరస్పరం మాట్లాడిన నేతలు ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ సమస్యల గురించి కూడా మాట్లాడారని ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఇరువురు నేతలు టచ్లో ఉండేందుకు అంగీకరించారని ప్రధాని కార్యాలయం స్పష్టం చేసింది. మరోవైపు.. ఉక్రెయిన్లో దాడుల కారణంగా పుతిన్ అరెస్టుకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు వారెంట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయన విదేశాలకు వెళ్తే అరెస్ట్ అయ్యే అవకాశం కూడా ఉంది. ఈ కారణంగానే పుతిన్ ఇతర దేశాల్లో సమావేశాలకు హాజరుకావడంలేదని తెలుస్తోంది.

## రోజ్‌గార్ మేళా ఓ ఈఎమ్ఐ లాంటిది

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖరే

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : రోజ్‌గార్ మేళా పథకం ద్వారా ప్రధాని మోదీ తన ప్రతిష్ఠను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. సోమవారం రోజ్‌గార్ మేళాలో 51 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయంలో ఉపాధి అవకాశాలు లేవంటూ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఈ పథకాన్ని ఈఎమ్ఐగా ఆయన అభివర్ణించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానంటూ ప్రధాని వాగ్దానం చేశారు. కానీ, దఫదఫాలుగా వేల సంఖ్యలో మాత్రమే నియామక పత్రాలు ఇస్తున్నారు. ఈ పథకం ఈఎమ్ఐలా కొనసాగుతోంది. ఏటా వాయిదా పద్ధతిలో ఉద్యోగాలను కల్పిస్తున్నారు. మోదీజీ మీకు యువత భవిష్యత్తు పట్ల ఆందోళన ఉంటే.. మీరిలా చేసుండేవారు కాదు. ఈ మేళాలో కేవలం నూతన నియమకాలు మాత్రమే కాకుండా.. పదోన్నతి పొందిన వారి పేర్లు కూడా ఉన్నాయి. ఆ విషయాన్ని మోదీ ప్రస్తావించలేదు. భాజపా మాటల గారడీని, మోసాన్ని యువత గుర్తించింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారే మీకు సమాధానం చెబుతారు'' అని ఖర్గే ట్విటర్ వేదికగా విమర్శించారు. నియామక ప్రతాల పంపిణీ అంశంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్ స్పందిస్తూ.. నోట్ల రద్దు, జీఎస్టీ, లాక్డౌన్ వంటి అనాలోచిత నిర్ణయాలు స్థూల, మధ్య, సూక్ష్మ రంగాల పరిశ్రమల అభివృద్ధిని దెబ్బతీశాయన్నారు. ప్రధాని తన ప్రతిష్ఠను కాపాడుకునేందుకే ఈ రోజ్ గార్ మేళాతో ముందుకొచ్చారని విమర్శించారు. రెండు కోట్లు ఉద్యోగాలంటూ హామీ ఇచ్చి.. ఇప్పుడు వేల ఉద్యోగాలనే ఇస్తున్నారని ఆరోపించారు.

# అభివృద్ధి పథంలో ఆర్థిక వ్యవస్థ

- దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపే రోజు దగ్గర్లోనే ఉంది
- ఆ మూడు రంగాల్లోనే అధిక ఉద్యోగావకాశాలు
- రోజ్‌గార్ మేళాలో 51 వేల మంది యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు
- 51 వేల మందిలో ఎక్కువ మంది భద్రతా దళాల్లో ఉద్యోగం పొందినవారే
- వారందరినీ 'అమృత్‌కాల్ రక్షకులు'గా పేర్కొన్న ప్రధాని మోదీ





న్యూఢిల్లీ, ఆగస్టు 28 : భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి బాటలో పయనిస్తోందని, దాని వల్ల దేశంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. రాష్ట్రీయ రోజ్‌గార్ మేళాలో భాగంగా సోమవారం 51 వేల మంది యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని.. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్, ఫార్మా, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని, వాటిలో ఎక్కువ మంది యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ దశాబ్దంలోనే దేశంలోని ప్రతి సామాన్యుడికి లబ్ధి చేకూరేలా.. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని అన్నారు. ఆహారం నుంచి ఫార్మా వరకు, అంతరిక్షం నుంచి స్టార్టప్ల వరకు ప్రతి రంగం అభివృద్ధి చెందాలి. అప్పుడే దేశ ఆర్థి వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం దేశీయ ఫార్మా రంగం విలువ రూ.4 లక్షల కోట్లుగా ఉంది. 2030 నాటికి ఇది రూ.10 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. అలాగే, 2030 నాటికి దేశీయ పర్యాటక రంగం సైతం రూ.20 లక్షల కోట్ల విలువతో 13 నుంచి 14 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తుందని కేంద్రం అంచనా వేసింది. అంటే, రాబోయే పదేళ్లలో ఫార్మా, పర్యాటక రంగాల్లోనే ఎంతో మంది యువతకు ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి. వీటితోపాటు ఆటోమొబైల్ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని ప్రధాని మోదీ వెల్లడించారు. గత 9 ఏళ్లలో దేశంలోని వివిధ రంగాల్లో మార్పు కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. గతేడాది భారత్ నుంచి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని, అంతర్జాతీయంగా భారత్‌లో తయారైన వస్తువులకు డిమాండ్ పెరుగుతుందనేందుకు ఇదే నిదర్శనమని అన్నారు. 'మొబైల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఇకపై ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల తయారీపై కూడా దేశీయ పరిశ్రమలు దృష్టి సారించాలి. భారత్‌లో తయారైన ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపే రోజు దగ్గర్లోనే ఉంది' అని ప్రధాని మోదీ తెలిపారు.

సోమవారం ఉద్యోగ నియామక పత్రాలు పొందిన 51 వేల మందిలో ఎక్కువ మంది భద్రతా దళాల్లో ఉద్యోగం పొందినవారే ఉన్నారు. వారందరినీ ప్రధాని 'అమృత్‌కాల్ రక్షకులు'గా పేర్కొన్నారు. వీరు దేశానికి సేవ చేయడమే కాకుండా, దేశాన్ని కాపాడతారని అన్నారు.




# వరల్డ్ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్..

## నీరజ్ చోప్రా ఎంత ప్రైజ్‌మనీ గెలుచుకున్నాడో తెలుసా?

బుదాపెస్ట్: జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. వరుసగా సూపర్ పర్ఫార్మెన్స్ ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో అతను స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జావెలిన్‌ను 88.17 మీటర్ల దూరం విసిరి .. ఈవెంట్లో టాప్‌లో నిలిచాడు. అయితే గోల్డ్ మెడల్ గెలిచిన నీరజ్ చోప్రాకు.. 70 వేల డాలర్ల క్యాష్ ప్రైజ్ ఇచ్చారు. అంటే సుమారు 58 లక్షల నగదు అన్నమాట. ఇక ఈ ఈవెంట్లో రెండో స్థానంలో నిలిచిన పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్కు 35 వేల డాలర్లు అంటే 29 లక్షల ప్రైజ్‌మనీ దొరికింది. మూడవ స్థానంతో కాంస్యం గెలిచిన వడ్లేజ్‌కు 22 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది. అంటే దాని విలువ 18 లక్షలు. జావెలిన్ ఈవెంట్లోనే ఇండియాకు చెందిన మరో ముగ్గురు అథ్లెట్లు టాప్ 8 స్థానాల్లో ప్లేస్ దక్కించుకున్నారు. కిశోర్ జేనా అయిదవ, డీపీ మనూ ఆరవ స్థానాల్లో నిలిచారు. గతంలో వరల్ చాంపియన్షిప్లో ఎప్పుడు కూడా ముగ్గురు ఇండియన్లు టాప్ 8 స్థానాల్లో నిలువలేదు.



# ప్రజ్ఞానంద తల్లిదండ్రులకు అదిరిపోయే గిఫ్ట్..

- టెక్ దిగ్గజం అందిస్తున్న కారు ఇదే..!

ఫిడే వరల్డ్ కప్ రన్నరప్ ప్రజ్ఞానంద పేరు ఇప్పుడు దేశమంతా మార్మోగిపోతోంది. 18 ఏళ్ల ఈ గ్రాండ్ మాస్టర్ విశ్వ వేదికపై భారత దేశ మేధస్సుకు ప్రతీకగా నిలిచిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. అందుకని అతడి కుటుంబానికి టెక్ దిగ్గజం ఆనంద్ మహీంద్ర అదిరిపోయే బహుమతి ఇవ్వను న్నాడు. త్వర లోనే వాళ్ల ఇంట కొత్త ఎలక్ట్రిక్ కారు కొలువు దీరనుంది. ఈ విష యాన్ని స్వయంగా ఆనంద్ మహీంద్ర సోషల్ మీడియాలో వెల్ల డించాడు. 'ప్రపంచ కప్లో రన్నరప్గా నిలిచిన ప్రజ్ఞానందకు థార్ కారు గిఫ్ట్గా ఇవ్వాలని చాలామంది నన్ను అడిగారు. అయితే.. నా మనసులో మరో ఆలోచన ఉంది. తల్లి దండ్రులు తమ పిల్లల్ని చెస్ ఆడేలా ప్రోత్సహించేలా చేయాలని కోరుతున్నా. వీడియో గేమ్స్ బదులు పిల్లలకు నచ్చిన ఆటల్లో అడుగుపెట్టనివ్వండి.






అది ఒకరకంగా వాళ్ల అందమైన భవిష్యత్తుకు పెట్టుబడి లాంటి ది. ఎలాగంటే.. ఎలక్ట్రిక్ వెహికిల్స్. అందుకని నేను ప్రజ్ఞానంద తల్లిదండ్రులు నాగలక్ష్మి, రమేష్ బాబులకు కారును బహుమతి గా ఇస్తున్నా.తమ కొడుకు కలను గుర్తించి, అతడికి మద్దతుగా నిలిచినందుకు వాళ్లు మన కృతజ్ఞతకు అర్హులు' అని మహీంద్ర తన పోస్ట్లో రాసుకొచ్చాడు. ప్రపంచ వేదికలపై భారత దేశం గర్వపడేలా చేసిన పలువురు క్రీడాకారులకు మహీంద్ర ఇప్పటికే థార్ కారును బహుమతిగా ఇచ్చాడు. ఆ జాబితాలో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ నటరాజన్ తదితరులు ఉన్నారు. అజ్బజాన్లో ఈ మధ్యే ముగిసిన ప్రపంచ చాంపియన్ ఫైనల్లో ప్రజ్ఞానంద అద్వితీయ పోరాటంతో ఆకట్టుకున్నాడు. అయితే.. టై బ్రేక్‌లో వెనకబడి టైటిల్ చేజార్చుకున్నాడు. దాంతో, మాగ్నస్ కార్ల్సన్ కెరీర్లో మొదటి ఫిడే వరల్ కప్ ట్రోఫీని సొంతం చేసుకున్నాడు. రన్నరప్గా నిలిచిన ప్రజ్ఞానంద కెరీర్లోనే అత్యధిక రేటింగ్స్ సాధించాడు.

# ఆరోజు రూంలో కూర్చొని బాధపడుతున్నా.. యూవీ అలా చెప్పడంతో మనసు తేలికైంది

ఐపీఎల్ కెప్టెన్‌గా విజయవంతమైన రోహిత్ శర్మ భారత జట్టుకు ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా అందించలేకపోయాడు. అతడికి ఈసారి ప్రపంచ కప్ రూపంలో సువర్ణావకాశం దొరికింది. సొంత గడ్డపై జరుగనున్న ఈ మెగా టోర్నీలో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ప్రస్తుతం ఆసియా కప్ సన్నాహకాల్లో ఉన్న రోహిత్ 2011 వరల్ కప్ జట్టులో చోటు దక్కకపోవడంపై పెదవి విప్పాడు. అప్పుడు తాను తీవ్ర నిరాశకు గురయ్యానని, ఆ సమయంలో ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ ధైర్యం చెప్పాడని హిట్మ్యాన్ తెలిపాడు.'ఆరోజు నేను రూమ్లో కూర్చొని బాధ పడుతున్నా. ఆ సమయంలో ఏం చేయాలో నాకు దిక్కు తోచలేదు. సరిగ్గా అప్పుడే యువరాజ్ సింగ్ తన గదికి పిలిచాడు. ఇద్దరం కలిసి బయట డిన్నర్ చేసేందుకు వెళ్లాం అని రోహిత్ గుర్తు చేసుకున్నాడు. ఆరోజు యూవీ తనకు ధైర్యం చెప్పిన తీరును వివరిం చాడిలా. జట్టులో చోటు దక్కనప్పుడు ఎంత బాధగా ఉంటుందో నాకు తెలుసు. అయితే.. మంచి విషయం ఏంటంటే నీకు ఇంకా చాలా సమయం ఉంది. మేము వరల్ కప్ ఆడే ఈ టైమ్లో నువ్వు నీ ఆటపై బాగా దృష్టి పెట్టు. నైపుణ్యం పెంచుకొని జట్టులోకి రా. అప్పుడు నీవు వరల్ కప్ ఆడకపోవడం అనేది ఉండదని యూవీ నాతో అన్నాడు' అని రోహిత్ చెప్పుకొచ్చాడు. 2011లో ధోనీ నేతృ త్వంలోని భారత జట్టు చాంపియన్గా నిలిచిన విషయం తెలి సిందే. విధ్వసంక ఓపెనర్ అయిన రోహి త్ శర్మకు ఇది మూడో వరల్ కప్. అతడు 2015లో తొలిసారి ప్రపంచ కప్లో ఆడాడు. ఆ టోర్నీలో 330 రన్స్ చేశాడు. ఇక 2019 వరల్ కప్లో వైస్ కెప్టెన్గా బరిలోకి దిగిన హిట్మ్యాన్ వరుస సెంచరీలతో విరుచుకు పడ్డాడు. ఒకే ప్రపంచ కప్లో ఐదు శత కాలు బాదిన తొలి క్రికెటర్గా రికార్డు సృష్టించాడు. ఈ టోర్నీలో రోహిత్ 648 రన్స్ కొట్టాడు. టాప్ స్కోరర్గా నిలిచిన అతడికి 'గోల్డెన్ బ్యాట్ అవార్డు' లభించింది. ఈ సారి ప్రపంచ కప్ పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తోం ది. అక్టోబర్ 5న ఈ మెగా టోర్నీ మొదలవ్వనుం ది. తొలిమ్యాచ్లో ఇంగ్లండ్, న్యూజిలాండ్ ఢీ కొనను న్నాయి. ఫేవరెట్గా బరిలోకి దిగుతున్న టీమిండియా అక్టోబర్ 14న పాకిస్థాన్తో తలపడనుంది.





మనం సినిమా
manamcinema

# దర్శకుడిగా సూపర్‌స్టార్ కుమారుడు ఎంట్రీ..

## భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీ!

సినిమాలపై ఆసక్తి ఉన్న హీరోల తనయులు సాధారణంగా హీరోలు అవుతుంటారు. కొందరు మాత్రం ఇతర విభాగాల వైపు మొగ్గు చూపు తారు. అలాంటి కొందరిలో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొడుకు జేసన్ సంజయ్ ఒకరు. ఆయన తన తండ్రిలా యాక్టర్ కాకుండా డైరెక్టర్గా మారా డు. సంజయ్ దర్శకుడుకానున్నడంటూ కోలీవుడ్ మీడియాలో కొంతకాలం నుంచి వార్తలొ స్తున్నా యి. వాటికి తెరదించుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారిక ప్రకటన వెలువ రించింది. తమ బ్యానర్లో సంజయ్ ఓ సినిమాని తెరకెక్కి స్తున్నట్లు తెలిపింది. సంజయ్ని డైరెక్టర్గా పరిచయం చేస్తుండడంపై సంతోషం వ్యక్తం చేసింది. ఈ పోస్ట్పై విజయ్ అభి మానులు, నెటిజన్లు స్పందించారు. సంజయ్‌కు శుభా కాంక్షలు తెలిపారు. విజయ్ హీరోగా ఓ సినిమా ప్లాన్ చేయాలని కోరారు. సుభాస్కరన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో హీరో, హీరో యిన్లు ఎవరు? నేపథ్యమేంటి? తదితర విషయాలు త్వర లోనే తెలియనున్నాయి. తన తొలి చిత్రం ఖరారైన సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. ''నా స్క్రిప్టు నచ్చి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన సుభాస్కరన్ సర్‌కు, నా కల నెరవేరేలా చేసిన తమిళ్ కుమరన్కు థ్యాంక్స్. నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపికపై చర్చలు జరుగుతున్నాయి'' అని తెలిపాడు. చెన్నైలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన సంజయ్ కెనడాలో ఉన్నత విద్య అభ్యసించాడు. విదేశం లోనే ఫిల్మ్మేకింగ్ కోర్సు చేశాడు. సంజయ్ విషయంలో మరో గాసిప్ కూడా కోలీవుడ్ వర్గాల్లో కొన్నాళ్ల క్రితం చక్కర్లు కొట్టింది. తెలుగులో విజయం సాధించిన 'ఉప్పెన' సినిమాని తమిళంలో రీమేక్ చేసే అవకాశాలు న్నాయని, ఆ చిత్రంతో సంజయ్ హీరోగా తెరంగేట్రం చేయనున్నాడనే టాక్ వినిపించింది.

# సుధీర్‌కి ఈ క్వాలిటీస్ ఉన్న అమ్మాయే కావాలట..

సుడిగాలి సుధీర్ తాజా ఇంటర్వ్యూలో తనకు ఎలాంటి క్వాలిటీ ఉన్న అమ్మాయి కావాలి అనే విషయం మీద సుడిగాలి సుధీర్ స్పందించాడు. అయితే నిజంగా పెళ్లి చేసుకోవాలి అనుకున్న వాడికి అమ్మాయి కూల్ గా ఉండడం హ్యాపీగా ఉండడం లాంటి క్వాలిటీ ఉంటే చాలని అనుకుంటారని ఎందుకంటే ఒక మనిషి మరొక మనిషి నుంచి ఎక్స్పెక్ట్ చేసేది సాధ్యమైనంత వరకు అదే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతకు మించి ఇంకా ఎక్స్పెక్ట్ చేయడానికి కూడా ఏమీ లేదని ఈ 35 ఏళ్ల జీవితం నేర్పిందని చెప్పుకొచ్చాడు.

# ఆ హీరోతో రెండోసారి.. మరో బిగ్ ప్రాజెక్టులో హీరోయిన్‌గా శ్రీలీల..

ప్రస్తుతం టాలీవుడ్లో ఉన్న మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఎవరంటే వెంటనే గుర్తొచ్చే పేరు శ్రీలీల . యంగ్ హీరోల సినిమాల దగ్గర అగ్ర నటుల చిత్రాల్లోనూ కీలక పాత్రల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడి లిస్ట్లో చాలా సినిమాలే ఉన్నాయి. రానున్న ఆరు నెలల్లో శ్రీలీల నటిస్తోన్న ఆరు సిని మాలు వరుసగా విడుదల కానున్నాయి. ఇక తాజా గా మరో బిగ్ ప్రాజెక్ట్లో హీరోయిన్గా ఈ భామను ఓకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. గోపిచంద్ మలినేని దర్శకత్వంలో రవితేజ హీరోగా ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్లో హీరోయిన్గా శ్రీలీలను ఎంపిక చేసినట్లు మరోసారి వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను ప్రకటించిన ప్పుడే ఇందులో శ్రీలీలను తీసుకోనున్నా రని ప్రచా రం జరిగింది. తాజాగా ఈ ప్రచారం మరోసారి జోరందుకుంది. త్వరలోనే దీనికి సంబం ధించిన అధికారిక ప్రకటన రానుందని అంటు న్నారు. ఇక ఇప్పటికే వీళ్లిద్దరి కాంబోలో వచ్చిన 'ధమాకా' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే. రవి తేజ-శ్రీలీలల ఎనర్జీ ఈ సినిమాను రూ.100కోట్ల క్లబ్లో చేరేలా చేసింది. ఇప్పుడు మరోసారి ఈ హిట్



జోడి రిపీట్ అవుతుండడంతో సినీ ప్రియులు సంతోషిస్తున్నారు. గోపిచంద్ మలినేని, రవితేజ కాంబోలో రానున్న నాలుగో చిత్రంకావడంతో ఈ సినిమాపై అంచనాలు నెలకొ న్నాయి.ఇక ప్రస్తుతం రవితేజ 'టైగర్ నాగేశ్వర రావు'లో నటిస్తున్నారు. ఇందులో ఆయన సరసన నుపుర్ సనన్ నటిస్తోంది. తాజాగా ఆమెకు సంబం ధించిన ఫస్టుక్కు చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో ఆమె సారా పాత్రలో కనిపించనున్నట్లు తెలిపింది.

# నేను బాధితురాలినే..

## నిర్మాతపై అను ఇమ్మాన్యుయేల్ షాకింగ్ కామెంట్స్..

మజ్ను మూవీతో తెలుగులోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అను ఇమ్మాన్యుల్.. వెంటవెంటనే ఆఫర్లను దక్కించుకున్నారు. అయితే ఏ సినిమా అనుకున్న స్థాయిలో విజయాలు రాలేదు. అయినప్పటికీ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూనే ఉంది. కొంత మంది అంతే.. అందం, అభినయం ఉన్న కొంత మందికి లక్ కలిసి రాదు. అలాంటి భామల్లో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ వంటి హీరోల సరసన నటించిన రావాల్సిన బ్రేక్ మాత్రం రాలేదు ఈ భామకు. ఇక ఈ జాబితాలోకి లేటెస్ట్‌గా కుర్ర హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్ కూడా చేరింది. ఆమె ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి శచ్చిన కొత్తలో ఓ నిర్మాత వచ్చి ఓ సినిమా ఆఫర్ ఇస్తాను.. కాస్తా అడ్జెస్ట్ అవ్వాలని కోరాడట. అది విని కంగు తిన్నానని. చెప్పింది. అంతేకాదు ఇక ఆ ఆఫర్ను తిరస్కరించినట్లు తెలిపింది అను ఇమ్మాన్యుయేల్. ఈ భామ ప్రస్తుతం తమిళ్లో కార్తీ సరసన జపాన్ అనే ఓ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగానే ఆమె తనకు జరిగిన చేదు అనుభవాన్ని మీడియాతో పంచుకుంది. ప్రస్తుతం అను ఇమ్మాన్యుయేల్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇక అను ఇమ్మాన్యుయేల్.. మజ్ను సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తెలుగులో పవన్ కళ్యాణ్‌తో ఓ సినిమా అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, రవితేజ లాంటి హీరోలతో సినిమాలు చేసింది. అయినా కూడా స్టార్ హీరోయిన్‌గా ఎదగలేక పోయింది. చూడాలి మరి ఈ భామ భవిష్యత్తు ఎలా ఉండనుందో.. ఇక లేటెస్ట్‌గా తెలుగులో 2022లో అల్లు శిరీష్ సరసన ఊర్వశివో రాక్షసివో చిత్రంలో అను ఇమ్మాన్యుయేల్ నటించింది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.